

విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం, 7 మే 2025 | 8 పేజీలు

జగన్ దుర్యోధనుడు.. జగన్ సైన్యం కౌరవులు..

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి

విశాలాంధ్ర-జమ్మలమడుగు: రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ప్రధాని మంత్రి నరేంద్ర మోడీని విమర్శించడం సరైనది కాదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జమ్మలమడుగు పట్టణంలోని నారాపుర వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఉత్సవాల సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న అనంతరం విలేకరుల

2లో

తీరు మారని రెవెన్యూ శాఖ

- ఆగని భూ ఆక్రమణలు
- వంకలు, చెరువులు, కల్వర్టులను వదలని కబ్జారాయుళ్లు

విశాలాంధ్ర-బద్వేలు: కడప జిల్లాలో బద్వేలు ప్రాంతానికి ప్రత్యేకత ఉంది. కాలజ్ఞాన కర్త వీరబ్రహ్మేంద్రస్వామి వారు చెప్పిన భవిష్యత్తు వానిలో బద్వేలు ప్రాంతం రానున్న రోజుల్లో బస్తీగా మారనుంది అని చెప్పిన విషయం జనాలకు తెలుసో లేదో కానీ కబ్జాదారులకు మాత్రం ఈ అంశన్ని ప్రమాణికంగా తీసుకున్నారు. భవిష్యత్తులో పట్టణంగా మారనున్న బద్వేల్‌లో భూ కబ్జా వ్యాపారానికి మంచి గిరాకీ ఉంటుందని భావించారు దీనికి తోడు లంచాలకు మరిగిన రెవెన్యూ శాఖ తప్పిదాలు భూ కబ్జాదారులకు భాషటగా నిలుస్తున్నాయి మొదట కబ్జాదారులు స్థలాల ఆక్రమించి నిజమైన హక్కుదారుడికి అంతో ఇంతో ఇచ్చిన అనంతరం సంబంధిత స్థలానికి సంబంధించిన ధ్రువపత్రాలను సొంతం చేసుకుంటారు. అనంతరం స్థలాన్ని బహిరంగ మార్కెట్ల విక్రయించి లాభాలను పొందుతారు. ఈ లాభాల్లో కొంత వాటా తన కబ్జా కుసహకరించిన అనుచరులకు ఇస్తాడు. రెండవ దశలో రెవెన్యూ అధికారులును మచ్చిక చేసుకొని లంచాలు ఎరగా చెప్పి రెవెన్యూ కార్యాలయం ద్వారానే ధ్రువపత్రాలు సంపాదించుకునేవారు దాదాపుగా దశాబ్ద కాలం పాటు ఇతరహ భూ ఆక్రమణలు అమ్మకాలు కొనుగోలు అధికారికంగా సాగాయని చెప్పవచ్చు. మూడవ దశలో భూ ఆక్రమణదారుల ఆలోచన సరళి మారిపోయింది. అనవసరంగా ధ్రువపత్రాల కోసం లబ్ధిదారులను లేదా అధికారులను ప్రసన్నం చేసుకోవడం ఎందుకని తమె సొంతంగా డి పట్టాలను అనుబంధ పారాలను తమె తయారు చేయించుకోవడం మొదలు పెట్టారు ఫోర్జరీ సంతకాలు నకిలీ రాజ ముద్రలతో తయారైన ఈ నకిలీ ధ్రువపత్రాలు ను నూటికి నూరు శాతం నిజమైన ద్రవ పత్రాలుగా భ్రమింప చేసేవి అధికారుల సైతం ఈ సంతకం తమద కాదని నిర్ధారించుకునేందుకు ఎంతో కష్టపడాల్సి వచ్చేది. అంగ బలం అర్థబలంతోపాటు తాము సృష్టించుకున్న నకిలీ ధ్రువపత్రాలను పెట్టుబడిగా భూ ఆక్రమణలకు కబ్జాదారులు రంగం సిద్ధం చేశారు. నాలుగు గ్రామపంచాయతీలు రెండు మండలాల సమూహంగా ఉన్న బద్వేల్ పట్టణం లో ప్రధానంగా గోపవరం మండలం గోపవరం రెవెన్యూ విలేజ్ మడకల వారి పల్లి రెవెన్యూ విలేజ్ లలో ఉదాహరణకు కొన్నిసర్వే నెంబర్లు 265 226 14 51 16 49 15 46 953 16 65 బద్వేల్ మండలం సి కొత్తపల్లి చెన్నంపల్లి రెవెన్యూ విలేజ్ గుంతపల్లి రెవెన్యూ విలేజ్‌లలో 50 సర్వే నెంబర్ నుండి 80 1779 1780 సర్వే నెంబర్ వరకు అనేక అక్రమాలకు చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గోపవరం చెరువు భూమి రెడ్డి పల్లి చెరువులు పెద్ద చెరువులలో కొంత భాగం ఆక్రమణలో ఉన్నాయని కొన్నిచోట్ల జాతీయ రహదారికి ఆనుకొని కాల్ వార్డులు పగలగొట్టి ఆక్రమణ చేస్తున్న రెవెన్యూ అధికారులు కానీ ఇరిగేషన్ అధికారులు కానీ పట్టించుకున్న దాఖలాలు లేవు అనే ఆరోపణలు ఉన్నాయి. పత్రికలలో వచ్చిన కథనాలను అనుసరించి ఇది ప్రభుత్వ భూమి అనే బోర్డులు ఏర్పాటు చేసిన మరుసటి రోజు బోర్డు తీసేసి యధా ప్రకారం ఆక్రమణ కొనసాగిస్తున్నారు. ఇటీవల బద్వేల్ తాహసిల్దార్ ఉదయ భాస్కర్ రాజు గోపవరం తాసిల్దార్గా త్రిబువన్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన అప్పటి నుండి కబ్జాదారుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నప్పటికీ దిగువ స్థాయి అధికారులు మాత్రం కబ్జాదారులతో లాలూచీపడి పాత కథలు కొనసాగిస్తున్నారు. బద్వేలు గోపవరం మండల రెవెన్యూ సిబ్బందిలో కబ్జాదారులకు తమె సమాచారం అందించి వారి నుంచి ఆర్థిక లబ్ధి పొందుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. రహస్యంగా ఉంచాల్సిన రెవెన్యూ రికార్డులు సంవత్సరాల క్రితమే కబ్జాదారుల చేతిలో ఉండటం వలన అసలైన లబ్ధిదారులకు తాహసిల్దార్లు న్యాయం చేయలేకపోతున్నారు. బద్వేల్ తాహసిల్దార్ ఉదయ భాస్కర్ రాజు సెలవుపై వెళ్లడంతో మరో ఆక్రమణదారులు తమ ఆయుధాలకు పదును పెడుతున్నారు. లక్షల నుండి కోట్ల రూపాయల వరకు సాగిన బద్వేల్ కబ్జా కహానిని అడ్డుకోవాలంటే కలెక్టర్ స్థాయి అధికారి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి కార్యాలయ రికార్డులను కట్టుదిట్టంగా రూపొందిస్తే తప్ప భవిష్యత్తులో ఆక్రమణల పర్వనికి అడ్డ కట్ట వేసే అవకాశం ఉండదు. ఆ దశగా జిల్లా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని బద్వేల్ ప్రాంత ప్రజల కోరుతున్నారు. ఈ విషయంపై గోపవరం తాహసిల్దార్ త్రిభువన్ రెడ్డిని వివరణ కోరగా ఎన్నో ఏండ్లుగా కొనసాగుతున్న ఈ కబ్జాలపై విచారణ చేసి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలి

- జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎక్కడా కూడా అంతరాయం జరగకుండా నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి సంబంధిత విద్యుత్‌శాఖ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో.. ఏపీ ఎస్పీడిసిఎల్ ఆధ్వర్యంలో జిల్లా విద్యుత్ కమిటీ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరితో పాటు జమ్మలమడుగు, కమలాపురం, ప్రొద్దుటూరు ఎమ్మెల్యేలు హాజరయ్యారు. అందులో ఏపీఎస్పీడిసిఎల్ కడప జిల్లా పరిధిలో పునర్వ్యవస్థీకరించిన విద్యుత్ పంపిణీ రంగ పథకం మార్గదర్శకాలకు అనుగుణంగా - జిల్లాలో విద్యుత్ మౌలిక సదుపాయాలు - అభివృద్ధి, అనుబంధ శాఖల సమన్వయం తదితర ప్రధానాంశాలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వేసవిని దృష్టిలో ఉంచుకుని రానున్న రెండు నెలలు జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఎలాంటి కొరత రాకుండా ప్రత్యేక, ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలన్నారు. ప్రధానంగా కడప నగరంతో పాటు అన్ని మున్సిపాలిటీల్లో గృహ, వాణిజ్య, పారిశ్రామిక అవసరాలకు అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ ను అందించాలన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే, ఏవైనా అవసరం అయితే ప్రతిపాదనలను అందజేసి.. త్వరితగతిన పనులను పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా అధిక నీటి ఎద్దడి పరిస్థితులు లేకపోయినప్పటికీ.. ఈ వేసవిలో అన్ని గ్రామీణ ప్రాంతాల్లో తాగు, సాగునీటి అవసరాలకు సరిపడా విద్యుత్ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. సూర్యఘర్ పథకాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసేందుకు కృషి చేయాలన్నారు. వాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్ గురించి మాట్లాడుతూ.. ఈ స్కీమ్ విద్యుత్ పంపిణీ రంగ వ్యవస్థ యొక్క ఆర్థిక, కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి భారత ప్రభుత్వంచే అమలు చేయబడిన బృహత్తర కార్యక్రమం అన్నారు. రాష్ట్రంలో విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో

2లో

సోలార్ నిర్వాసితులకు న్యాయం చేస్తాం

- నష్ట పరిహారంతో పాటు ఉద్యోగం, అసైన్మెంట్‌లో భూమి ఇప్పించేందుకు కృషి
- జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్

విశాలాంధ్ర-గాలివీడు: తూముకుంట సోలార్ నిర్వాసితులకు సముచిత న్యాయం చేస్తామని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ తెలిపారు. మంగళవారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం సభా భవనంలో ఆర్డీవో శ్రీనువాసులుతో కలసి తూముకుంట సోలార్ రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 100మెగావాట్ల అదనపు సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణం కోసం భూసేకరణలో భాగంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన మేరకు నష్ట పరిహారం చెల్లించడం జరుగుతుందన్నారు. అంతేగాక భూమి కోల్పోయిన రైతులకు నష్టపరిహారంతో పాటు వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం, అర్హులైన వారికి అసైన్మెంట్ లో భూమి ఇప్పించేలా కృషి చేస్తామని వారు రైతులకు హామీ ఇచ్చారు. ఆరుగాలం పంటలు పండే పచ్చటి వ్యవసాయ భూములను తీసుకుంటున్న ప్రభుత్వం ఆమేరకు యకరాకు రూ.6 లక్షలు రూపాయలు చెల్లించాలని రైతులు జేసీ దృష్టికి తీసుకెళ్లారు. అయితే ప్రభుత్వం గణన ప్రకారం యకరాకు రూ.3.30 లక్షలు మాత్రమే ఇవ్వగలమన్నారు. రైతుల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి యకరాకు రూ.3.60 లక్షలకు పెంచి ఇప్పించేందుకు కృషి చేస్తానని ఆయన రైతులకు హామీ ఇచ్చారు.అంతేగాక హెచ్పీ సీఎల్ లాంటి సంస్థలు వస్తే గ్రామాల్లో ఉన్న యువతకు ఉపాధి,ఉద్యోగాలు లభిస్తాయని స్పష్టం చేశారు. సేకరించిన భూమిలో 16 మందికి చెందిన 57 యకరాలు ప్రభుత్వ భూమి కాగా, డికెటీ పట్టాలు కలిగిన 61 యకరాల భూమి 16 మంది రైతులదిగా గుర్తించినట్లు వారు తెలిపారు. అంతకు మునువు జేసీ తూముకుంట ప్రకాష్ నగర్ కాలనీలో సోలార్ ప్లాంట్ ను రైతులతో కలసి సందర్శించారు. అనంతరం వెలిగళ్ళు పార్కులో మరుగుదొడ్ల నిర్మాణం కోసం కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సోలార్ డీఈ శివశంకర్ నాయుడు, తాహసీల్దార్ భాగ్యలత, ఆర్ఐ బాలజీ, రైతులు పాల్గొన్నారు.

జగన్ దుర్యోధనుడు.. జగన్ సైన్యం కౌరవులు

మొదటి పేజీ తరువాయి

సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ వైయస్ షర్మిల బిజెపి పార్టీని విమర్శించడం మానుకొని తన సోదరుడు జగన్ ఒక దుర్మార్గుడని ఆయన సైన్యం కౌరవులు లాంటి వాళ్ళని అభివర్ణించారు. ఆంధ్ర రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి కనీసం డిపాజిట్లు కూడా దక్కలేదని, కనీసం షర్మిలాకు కూడా డిపాజిట్లు రాలేదని అలాంటి వారు బిజెపి పార్టీని విమర్శించడం సరైంది కాదన్నారు. రాబోవు రోజుల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ ఐ, కాంగ్రెస్ వై ఇకపై ఉండవున్నారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి పార్టీలు బలపడుతున్నాయని రాబోవు జెమిలి ఎన్నికలలో కూడా రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి తిరిగి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. డబల్ ఇంజన్ సర్కార్ ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. జమ్మలమడుగు ప్రాంతంలో ప్రతి గ్రామంలో రోడ్లు నిర్మిస్తున్నామని అన్నారు. రాబోవు మూడు సంవత్సరాల లో రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణ పనులు పూర్తి అవుతాయని తెలిపారు. వైయస్ షర్మిల కళ్ళకు గంతలు కట్టుకున్న గాంధారి లాంటిది అన్నారు. రాష్ట్రం ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాకపోయినప్పటికీ అనేక సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలలో దూసుకుపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ యూత్ నాగేశ్వర్ రెడ్డి, ఎన్డీఏ కూటమి నాయకులు గోన పురుషోత్తం రెడ్డి, నవనీష్ రెడ్డి, కౌన్సిలర్ బాణా శివ లింగారెడ్డి, అధికారులు, పోలీసులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉప ముఖ్యమంత్రి అన్ని మతాలకు ఆత్మీయులు

- ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: రాష్ట్ర కూటమి ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ అన్ని మతాలకు ఆత్మీయులు అని కూటమి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ పేర్కొన్నారు. మంగళవారం జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో ముస్లిం జనసేన ఫోరం నాయకులు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వక్రీకరించి ముస్లిం సమాజాన్ని కించ పరిచినట్లు నీచంగా వికృత వార్తలను వండి వారిస్తున్న నాయకుల వైఖరిని తీవ్రంగా ఖండించారు. జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర మాట్లాడుతూ పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు వేరు, ముస్లిం సమాజం వేరు అనే విషయాన్ని ప్రతి భారతీయుడు అర్థం చేసుకోవాలన్నారు. సెక్యులరిజం పేరుతో పరిదులు దాటి మాట్లాడుతున్న సూడో సెక్యులరిస్టులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. జిల్లా జనసేన ముస్లిం ఫోరం నాయకులు మాట్లాడుతూ వైసిపి అజ్ఞానులు కొంత మంది దుష్ప్రచారం చేయడం మానుకోవాలని హెచ్చరించారు. రాజకీయ లబ్ది కోసం తప్పుడు ప్రచారం చేసే వారికి పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. ఈ సమావేశంలో పిసిఎన్ బ్రదర్స్ పగడాల చంద్రశేఖర్, వెంకటేష్, ముస్లిం జనసేన ఫోరం నాయకులు మహమ్మద్ ఆలీ పఠాన్,గౌస్ లాజమ్, షోయబ్, సాధక్, షబ్బీర్, షేక్ మహబూబ్ బాష, రియాజ్, సుంకేసుల మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలి

మొదటి పేజీ తరువాయి

నాణ్యత, విశ్వసనీయతను పెంచే లక్ష్యంతో ఎపి సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ వారు ఆర్డిఎస్ఎస్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ.. కమలాపురం నియోజకవర్గంలో - రైతులకు వ్యవసాయ అవసరాలకు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి ఆర్థిక భారం లేకుండా.. వ్యవసాయ అవసరాలకు విద్యుత్ పరికరాలు గానీ, మౌలిక సదుపాయాలు గానీ, విద్యుత్ సరఫరాను లాభాపేక్ష లేకుండా చేపట్టాలన్నారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రతి అధికారి - రైతులతో సమన్వయం చేసుకుంటూ పని చేయాలన్నారు. సూర్యఘర్ పథకాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసి.. విద్యుత్ ఆదాకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడిసిఎల్ ఎస్ఈ రమణ, ఏఈలు, డీఈలు, జేఈలు అనుబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దేవాన్ష్ పుట్టిన రోజు వేడుకలు

- ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఆకేపాటి

విశాలాంధ్ర-రాజంపేట: ఊటుకూరు ఎంపీటీసీ నాగ చంద్రశేఖర్ రెడ్డి సోదరుడు నాగ అశోక్, ఊహ దంపతుల రెండవ కుమారుడు నాగ దేవాన్ష్ పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఎస్.ఏ-1 కళ్యాణమంటపం నందు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి, ఆకేపాటి శ్రీనివాసులు రెడ్డి అన్నమయ్య జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పాపినేని విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆకేపాటి మాట్లాడుతూ దేవాన్ష్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో గొప్ప పదవులు అలంకరించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం మండల వ్యాప్తంగా పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న అతిథులకు అతిథి భోజనం ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో మండల కో ఆప్షన్ నెంబర్ సయ్యద్ గౌస్ బాషా పాల్గొన్నారు.

గాలివీటి అమ్మకు ప్రత్యేక పూజలు పట్టు వస్త్రాలు

విశాలాంధ్ర-సుండుపల్లె: వీరబల్లె గాలివీడు మండలంలో వెలసిన గాలివీటమ్మకు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా పట్టు వస్త్రాలు చీర సారా సమర్పించిన వీరబల్లె మండలానికి చెందిన గాలివీటి కుటుంబ సభ్యులు ఎంతో ఆహ్లాదకరంగా ఉత్సవం జరగాలని నృత్యాలు మరియు బాణసంచా పేలులతో అంగరంగ వైభవంగా పట్టు వస్త్రాలు సమర్పించిన గాలివీటి కుటుంబ సభ్యులు.

విద్యార్థులను ప్రోత్సహించేందుకే సన్మానం

- సర్పంచ్ హరికృష్ణారెడ్డి

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులను ప్రోత్సహించేందుకే సన్మానం కార్యక్రమం చేపట్టామని వెంకటరెడ్డిపల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ నాయని హరికృష్ణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఎన్విఎస్ గిరిజన కాలనీలోని అంగన్వాడి కేంద్రంలో జరిగిన కిశోర బాల వికాసం కార్యక్రమంలో సర్పంచ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కోడూరు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో చదివి 600 మార్కులకు గాను 540 అత్యధిక మార్కులు సాధించిన వెంకటరెడ్డిపల్లి ఎన్ విఎస్ గిరిజన కాలనీకి చెందిన మూలల దీపిక బాలికను అబినందిస్తూ సన్మానించామన్నారు. విద్యార్థులు బాగా కష్టపడి చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి సమాజానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. గురువుల పట్ల భక్తి,సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. పంచాయితీ పరిధిలో డ్రాఫౌట్స్ లేకుండా చూడాల్సిన భాద్యత అందరిపైనా ఉందన్నారు. బాల్య వివాహాలను సమూలంగా నిర్మూలిద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ కొండా సురేఖ, ఎఎన్ఎం జ్యోతి, ఆశా వర్కర్ పుష్ప, మాజీ జెడ్పిటిసి పాలేపు శ్రీనివాసులు, అంగన్వాడి స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

పాలకొండ్రాయుడికి సంతాపం తెలిపిన మంత్రి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: మాజీ ఎమ్మెల్యే పార్లమెంటు సభ్యుడు సుగవాసి పాలకొండ రాయుడు మృతి పట్ల రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాలకొండ రాయుడు భౌతిక గాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పాలకొండ రాయుడు మృతి తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలకు తీరని లోటు అన్నారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. టిడిపి నాయకులు మౌర్యా రెడ్డి తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

గాలివీటమ్మకు పట్టువస్త్రాల సమర్పణ

విశాలాంధ్ర-గాలివీడు: మండల కేంద్రంలో పవిత్ర కుషావతి నదీ తీరాన వెలసిన గాలివీటి గంగమ్మకు వీరబల్లి వాస్తవ్యులు కీ.శే గాలివీటి విశ్వనాథ రెడ్డి వారి కుటుంబ సభ్యులు, కుమార్తెలు, అల్లుళ్ల పట్టు వస్త్రాలు సమర్పించారు.మంగళవారం గేటు వద్ద నుండి మేళతాళాలతో డప్పువాయిద్యాల మధ్య ఊరేగింపుగా బస్టాండ్ మీదుగా పట్టువస్త్రాలను తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. ఈకార్యక్రమంలో గోపనపల్లె వాస్తవ్యులు మిట్టపల్లి వెంకట్రామణ రెడ్డి,డా.పుల్లారెడ్డి చక్కభజనలు ఏర్పాటు చెయ్యగా,పప్పిరెడ్డి భారతి, పప్పిరెడ్డి ఉమామహేశ్వర్ రెడ్డి లు భోజన వసతిని ఏర్పాటు చేశారు.ఇదిలా ఉండగా ఈనెల 12,13 తేదీల్లో గాలివీటమ్మ తిరుణాలను అత్యంత వైభవోపేతంగా జరపనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ట్రిపుల్ఐటీ విద్యార్థుల ధర్నా

విశాలాంధ్ర-వేంపల్లి: వైఎస్సార్ కడప జిల్లా వేంపల్లి మండలం ఆర్కేవ్యాలి ట్రిపుల్ఐటీ కళాశాల వద్ద మంగళవారం విద్యార్థులు ధర్నాకు దిగారు. వివరాల్లోకి వెళితే.. ఇక్కడ నాలుగేళ్లు పూర్తి చేసుకున్న విద్యార్థులు వారి సర్టిపికెట్ కోసం మంగళవారం ట్రిపుల్ఐటీ కళాశాలకు వచ్చారు. అయితే తమకు ఫీజులు బకాయిలు ఉన్నాయని, బకాయిలు చెల్లిస్తే సర్టిఫికెట్లు అందజేస్తామని అధికారులు షరతులు విధించారు. రెండేళ్లుగా ఫీజు రీఎంబర్స్మెంటు రాకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. రెండేళ్లుగా ఫీజు రీఎంబర్స్మెంటు రాకపోవడం తమకు సంబంధంలేదని విద్యార్థులు పట్టుబట్టారు. ప్రభుత్వం చెల్లించే రీఎంబర్స్మెంటుతో తమకు ఎలాంటి సంబంధంలేదని కావున తమ సర్టిపికెట్లు ఇవ్వాల్సిందేనని విద్యార్థులు బీష్మించారు. ఈ విషయం ఆలోచించి నిర్ణయం తీసుకుంటామని అధికారులు చెప్పడంతో విద్యార్థులు తాత్కాలికంగా దర్నా విరమించారు.

అక్రమ సారా బట్టీలను ధ్వంసం చేసిన ఎక్సైజ్ శాఖ టీం

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: నియోజకవర్గం పరిధిలోని ఓబులవారిపల్లి మండలంలోని వైకోట,కె బుడుగుంటపల్లి పరిసర ప్రాంతాలలో అక్రమంగా నాటుసారా తయారు చేసే సారా బట్టీలను మంగళవారం అసిస్టెంట్ కమిషనర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ, ఎన్ఫోర్స్మెంట్ టీం, ఎక్సైజ్ సూపరింటెండెంట్ బృందం, కోడూరు ఎస్ హెచ్ ఓ, రాజంపేట ఎక్సైజ్ సిబ్బంది, కోడూరు, ఓబులవారిపల్లి సివిల్ పోలీసులు సంయుక్తంగా ఆఖస్మిక మెరుపు దాడులు చేసి విలువైన 5 సారా బట్టీలను క్షేత్రస్థాయిలో గుర్తించి ధ్వంసం చేశామని ఎక్సైజ్ శాఖ సిఐ టికె తులసి తెలిపారు. నాటు సారా తయారీకి ఉపయోగించే 1110 లీటర్లు వాష్ చేసి,5 లీటర్లు ఐడి మద్యం స్వాదీనం చేసుకుని సీజ్ చేశామన్నారు. వైకోటకు చెందిన కొనేటి మణి,చవాకుల సుబ్రమణ్యంలను అభియోగులుగా గుర్తించామన్నారు. కె బుడుగుంటపల్లికి చెందిన బండారు కిరణ్, శ్రీనివాసులు,బత్తల చంద్ర, వల్లెపు నాగేశ్వరరావు తదితరులకు నాటుసారా తయారిలో ప్రధానంగా ఉన్నారన్నారు.టి నాగయ్య ను,ఎస్ దస్తగిరి ని అరెస్టు చేశామన్నారు.అందరిపైన కేసు నమోదు చేసి దర్యాప్తును వేగవంతం చేస్తున్నామని ఎక్సైజ్ సిఐ టికె తులసి తెలిపారు.

పాస్ పోర్ట్ పోయినది

అన్నమయ్య జిల్లా పెనగలూరు మండలం, ఇంటి నెంబర్ 1/63, ఈటిమాపర్పుం గ్రామానికి చెందిన డొంకా రామయ్య కుమారుడు డొంకా మల్లీశ్వరయ్య అను నేను 20-04-2025వ తేదీన నా ఇంటి నుంచి పెనగలూరుకు బైక్పై వెళుతుండగా మార్గమధ్యలో నా ఒరిజినల్ పాస్పోర్ట్ నెంబరు ౚ 7805749 పోయినది. చుట్టుపక్కల ఎంత వెతికినా కనిపించలేదు. దొరికిన వారు తెచ్చి ఇవ్వవలసినదిగా మనవి.

సెల్ నెంబర్ : 9398192730

పరిశోధన పత్రం ప్రచురణకు అర్హత పొందిందన మిట్స్

విశాలాంధ్ర-మదనపల్లె:మదనపల్లె సమీపంలో ని మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్, మదనపల్లి కళాశాల నందు బి.టెక్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న వై యుగంధర్ రెడ్డి, కే రేవతి, ఎస్.ఎం అబ్దుల్ రజాక్, సి. మనోహర్, ఎం. చరణ్ సాయి నాయుడు బళ్లారి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ మేనేజిమెంట్, బళ్లారి కళాశాలలో జరిగిన అంతర్జాతీయ సాంకేతిక సదస్సులో "10 యూనిట్ పవర్ ఉత్పత్తి వ్యవస్థలో ఖర్చు మరియు ఉద్గారాలను గరిష్ఠంగా తగ్గించడంపై విండ్స్ ఎనర్జీ ఇంటిగ్రేషన్‌తో వివిధ ఆప్టిమైజేషన్ సాంకేతికతల ఉపయోగం" అనే అంశంపై పరిశోధనకు గాను పరిశోధన పత్రం ప్రచురణకు అర్హత పొందింది అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ తెలియజేశారు. ఇప్పటి పారిశ్రామిక యుగంలో పునరుత్పాదక ఇంధన వనరుల సమర్థవంతమైన వినియోగం అత్యంత అవసరంగా మారింది అని, ఈ నేపథ్యంలో, విద్యుత్ ఉత్పత్తి వ్యవస్థల్లో ఖర్చును తగ్గించడం, ఉద్గారాలను నియంత్రించడం మరియు విండు శక్తిని సమర్థవంతంగా సమీకరించడం లక్ష్యంగా తీసుకుని 10 యూనిట్ల పవర్ జనరేషన్ వ్యవస్థపై సమగ్ర అధ్యయనం నిర్వహించబడింది. ఈ అధ్యయనంలో ఫైర్‌ఫ్లై అల్గోరిథం, జన్యు అల్గోరిథం, పార్టికల్ స్వామ్ ఆప్టిమైజేషన్ వంటి ఆధునిక ఆప్టిమైజేషన్ పద్ధతులు వినియోగించబడ్డాయి. విండు శక్తి అనేది స్థిరత్వం లేని వనరు అయినప్పటికీ, ఈ సాంకేతికతల ద్వారా దాన్ని విద్యుత్ గ్రిడ్‌లో సమర్థవంతంగా ఇంటిగ్రేట్ చేయగలిగారు. ఫలితంగా, విద్యుత్ ఉత్పత్తిలో ఖర్చు గణనీయంగా తగ్గించడమేకాక, కార్బన్ డై ఆక్సైడ్ వంటి హానికరమైన ఉద్గారాల ఉత్పత్తి తగ్గింది అని విభాగాధిపతి డాక్టర్ పవన్ కుమార్ తెలిపారు. పరిశోధనకు సహకరించిన కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ కే రేవతి మరియు విద్యార్థులను కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అభినందనలు తెలియజేసారు.

కిశోరి వికాసంపై అవగాహన

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పోట్లదుర్తి అంగన్వాడి కేంద్రం ందు 'కిషోరి వికాసం' వేసవి శిక్షణ కార్యక్రమంలో భాగంగా బాలికలకు ఋతుస్రావం పరిశుభ్రత మరియు బాల్య వివాక్ష్మిఆలు వాటి వలన వచ్చే దుష్పరిణామాల గురించి అవగాహణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వైద్యాధికారి డా.జ్యోష్ణ ఋతుస్రావం పరిశుభ్రత గురించి మాట్లాడుతూ ఋతుక్రమ పరిశుభ్రత నిర్వహణ బాలికల గౌరవానికి మరియు శ్రేయస్సుకు చాలా ముఖ్యమైనదని, బాలికలందరు ఋతుక్రమ సమయంలో ఇంట్లోనే ఉండకుండా బడికి హాజరు కావాలంటే వారికి ఋతుక్రమం గురించి తప్పకుండా తెలియాలని, పరిశుభ్రమైన నాప్‌కిన్‌లు వాడుకోవాలని, చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవాలని అలాగే మంచి పోషకాహారం తీసుకోవాలని తెలిపారు. సీడీపీఓ ముంతాజ్ బేగం మరియు హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు బాల్య వివాహాలు వాటి వలన జరిగే దుష్పరిమానాల గురించి మాట్లాడుతూ 18పంవత్సకాలు నిండని వ్యక్తులందరూ బాలలే అని, బాల్య వివాహం వధూవరులలో ఏ ఒక్కరైనా నిర్దేశించిన వయస్సుకంటే తక్కువ వయస్సు అంటే అమ్మాయికి 18సంవత్సరాలు, అబ్బాయికి 21సంవత్సరాలు పూర్తి కాకుండా వివాహం చేస్తే దానిని బాల్య వివాహం అంటారని, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో బాలికల సగటు వివాహ వయస్సు 15సంవత్సరాలుగా ఉందని, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం అని, బాల్య వివాహాల వల్ల కలిగే దుష్ఫలితాల్లో అత్యంత ప్రమాదకరమైనదని చిన్న వయస్సులో గర్భం దాల్చడం అని, బాల్య వివాహాలను నిర్మూలించాలంటే తల్లిదండ్రులకు అవగాహణ కల్పించాలని అన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతుంటే మీ గ్రామంలోని పంచాయతీ సెక్రటరీ, అంగన్వాడి లేదా ఏఎన్ఎంలకు తెలియజేయాలని, చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1098కు కాల్ చేసి చెప్పవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ రవి శంకర్‌రాజు, సూపర్‌వైజర్ ఉమారాణి, ఏఎన్ఎం, ఆశా మరియు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

సుగవాసి పాలకొండ్రాయుడుకు ఘనంగా నివాళి



విశాలాంధ్ర-రాయచోటి: శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల స్థాపనకు ప్రేరణగా నిలిచిన రాయచోటి పెద్దాయన, శ్రీ సుగవాసి పాలకొండ్రాయుడు మంగళవారం స్వర్గస్థులైన వార్త మమ్మల్ని తీవ్రంగా బాధించిందని కళాశాల చైర్మన్ కేపివి సుబ్బయ్య తెలిపారు. వారు కళాశాల అభివృద్ధికి అందించిన సేవలు చిరస్మర ణీయమైనవి. ఆయన చూపిన మార్గాన్ని అనుసరిస్తూ యువతకు నాణ్యమైన విద్యను అందించేందుకు శ్రీ సాయి విద్యా సంస్థలు కట్టుబడి ఉన్నాయని కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా.సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ విషాద సమయంలో భగవంతుడు ఆదరణ, ధైర్యాన్ని ప్రసాదించాలని అందరూ మనస్ఫూర్తిగా ప్రార్థించారు. ఈ సంతాప సభ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.బాలాజీ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని సమయం మౌనం పాటించారు.

ఆర్టీసీ డ్రైవర్ మృతి పట్ల విచారం వ్యక్తం చేసిన మంత్రి

విశాలాంధ్ర-రాయచోటి:రాయచోటి డిపోలో పనిచేస్తున్న ఆర్టీసీ డ్రైవర్ చంద్ర మృతి పట్ల రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విచారణ వ్యక్తం చేశారు. డ్రైవర్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు.

మూగజీవాల సేవలో హెల్పింగ్ మైండ్స్

ఎండ తీవ్రతలు పెరగడంతో మూగజీవాలకు అండగా నిలిచిన హెల్పింగ్ మైండ్స్

విశాలాంధ్ర-మదనపల్లె:కడప హైవే ముదివేడు అటవీ ప్రాంతాల్లో ఉన్న వానరులకు ఆహారం,నీటి సదుపాయం కల్పించిన హెల్పింగ్ మైండ్స్ బృందం.ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ రోజు రోజుకు ఎండలు పెరుగుతున్నాయి అడవుల్లో వన్యప్రాణాలు నీటి కోసం తల్లడిల్లుతున్నాయి. అరణ్యంలో ఎండల తీవ్రత పెరగడంతో మూగజీవాలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నాయి. ఎండలు తీవ్రం కావడంతో గుక్కెడు నీటి కోసం అవి మైళ్ళ దూరం ప్రయాణం చేస్తున్నాయి.గొంతులోకి ఒక్క చుక్క నీరు కూడా దొరక్క వన్యప్రాణులు, పక్షులు గిల గిలా కొట్టుకుంటూ చనిపోతూ ఉంటాయి. త్రాగేందుకు నీరు లేక,ఆహారం దొరక్క మూగజీవాలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నాయి అని వాటికి నీటి, ఆహార సదుపాయం కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ సభ్యులు విశ్వ నాథ్, అర్షియా,కిరణ్,రష్మీక, సికిందర్, చైతు,చరణ్,రాబియా అంజూమ్ పాల్గొన్నారు.

విద్యార్థిని, విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక ప్రధమ శ్రేణి శాఖా గ్రంధాలయం నందు మంగళవారం నాడు ప్రొద్దుటూరు శాఖా గ్రంధాలయం నందు జరిగే వేసవి విజ్ఞాణ శిబిరము నందు శక్తి టీం శివకుమారి విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి ఏ విధంగా ఎదుర్కోవాలో వివరించారు. అలాగే పోలీస్ వారి చట్టాల గురించి విద్యార్థులకు అవగాహణ కల్పించారు. అదేవిధంగా శక్తి యాప్ ద్వారా విద్యార్థులు తమను తాము ఏ విధంగా సెల్ఫ్ డిఫెన్స్(ఆత్మ రక్షణ) చేసుకోవాలలో అవగాహణ కల్పించారు. అలాగే 100పోలీస్ నెంబర్స్ అలాగే 1098 బాల్య వివాహాల గురించి అవగాహణ కల్పించారు. మైనర్లు మోటార్ బైకులను డ్రైవింగ్ చేయకూడదు అని, అలా చేస్తే మైనర్లతో పాటు తమ తల్లిదండ్రులకు శిక్ష పడుతుందని తెలిపారు. చట్ట బద్ధమైన అన్ని విశయాలను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో తెలియజేశారు. ప్రతి ఒక్కరూ శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని మిమ్మల్ని మీరు సెల్ఫ్ డిఫెన్స్ చేసుకోవాలని తెలిపారు. సమ్మర్ క్యాంప్‌లో మీలో ఉన్నటువంటి స్కిల్స్‌ను డెవలప్ చేసుకోవాలని తెలిపారు.

జిల్లాకు చేరిన ఆక్స్ఫర్డ్ డిక్షనరీలు

విశాలాంధ్ర-రాయచోటి:2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర పథకంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థులకు పంపిణీ చేయడానికి ఆక్స్ఫర్డ్ డిక్షనరీలు జిల్లాకు చేరాయని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఆంగ్లం మీద పట్టు సాధించడానికి, విద్యార్థి స్వతహాగా ఆంగ్ల పదాల అర్థాలు తెలుసుకోవడానికి, జిల్లాలోని 6వ తరగతి విద్యార్థులకు ఆక్స్ఫర్డ్ డిక్షనరీలు అందిస్తామని, తెలుగు డిక్షనరీలు కాకుండా, ఈ సారి ఉర్దూ మీడియం విద్యార్థులకు ఆంగ్లము- ఆంగ్లము, ఉర్దూ డిక్షనరీలు అందిస్తున్నట్లు తెలిపారు. 653 ఉర్దూ డిక్షనరీలు, పీఎం శ్రీ పాఠశాలల్లో చదివే వారి కోసం 2705 డిక్షనరీలు, ఇతర ప్రభుత్వ పాఠశాలలో చదివే వారి కోసం 8189 డిక్షనరీలు జిల్లాకు చేరాయని, వీటిని 6వ తరగతి చదువుతున్న విద్యార్థుల సంఖ్యనుగుణంగా మండలాలకు చేరవేస్తామన్నారు. స్టాక్ పాయింట్ సందర్శనలో ఆయన వెంట జిల్లా సమగ్రశిక్షా కమ్యూనిటీ మొబలైజేషన్ అధికారి (సీఎంఓ) కరుణాకర్, ఆక్స్ఫర్డ్ ప్రాంతీయ మేనేజర్ వేంకటపతి నాయుడు తదితరులు ఉన్నారు.

తిరుమల రాయుడిని సందర్శించిన దేవాదాయ శాఖ అధికారి

విశాలాంధ్ర-సంబేపల్లె:సంబేపల్లె మండల పరిధిలోని నారాయణరెడ్డి పల్లె గ్రామం జగనన్న కాలనీ సమీపంలో వెలసిన తిరుమలరాయ స్వామి ఆలయాన్ని మంగళవారం జిల్లా దేవాదాయ శాఖ అధికారి విశ్వనాథరెడ్డి సందర్శించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు తిరుమల రాయ గుట్ట ఆలయ విశిష్టతను ప్రాముఖ్యతను వివరించారు. ఆలయ సమీపంలోని పాతకాలపు నాటి నీటి దొన విశిష్టతను కోనేరు నిర్మాణం అభివృద్ధిపై చర్చించారు. వేసవికాలంలోనూ దొన యందు నీళ్లు నిల్వ ఉంటాయని పక్షులకు, భక్తులకు ఈ నీరు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఆలయ విశిష్టతను దేవాదాయశాఖ దృష్టికి తీసుకువెళ్లి అభివృద్ధి కొరకు చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చల్లా చంద్రశేఖర్, ఏం రెడ్డయ్య, ఆర్ శేఖర్, ఏ.రెడ్డయ్య, పూజారి పెద్ద రెడ్డప్ప, రెడ్డి శేఖర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మదనపల్లె వాసి చిత్తూరులో ఆత్మహత్య

విశాలాంధ్ర-మదనపల్లె : మదనపల్లె వాసి చిత్తూరులో ఆత్మహత్య చేసుకున్న విషాదకర సంఘటన మంగళవారం వెలుగు చూసింది. పోలీసుల కథనం మేరకు.. పట్టణంలోని కురవంకలో కాపురం ఉంటున్న వీరబ్రహ్మేశ్వర రావు కుమారుడు వీర వెంకట నాగ రాఘవేంద్ర వ్యాస కుమార్(42) ఈనెల 1న చిత్తూరుకు ఇంటర్వ్యూ వెళ్ళాడు. అక్కడే తన భార్య కూడా నర్సుగా పని చేస్తుండడంతో, వీర వెంకట నాగ రాఘవేంద్ర వ్యాస కుమార్ కు ఏం కష్టం వచ్చిందో ఏమో.. చిత్తూరులో పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకుంటున్నట్లు భార్యకు ఫోన్ చేసి చెప్పాడు. ఆమె వచ్చి వెంటనే వేలూరు సీఎంసికి తీసుకెళ్లి చికిత్స చేయింది. పరిస్థితి విష మించడంతో మదనపల్లిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకువచ్చింది. మంగళవారం సాయంత్రం మృతి చెందడంతో కుటుంబీకులు కన్నీరు మున్నీరుగా వినిపించారు. చిత్తూరు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు

కాట్లాటపల్లి రోడ్డులో గుర్తుతెలియని వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య

మారుతి నగర్ పాడుపడ్డ కోళ్ల ఫారంలో ఘటన

విశాలాంధ్ర-మదనపల్లె:అన్నమయ్య జిల్లా, మదనపల్లె పట్టణంలోని నీరుగట్టువారిపల్లెకు సమీపంలోని కాట్లాటపల్లె రోడ్డులో గుర్తుతెలియని వ్యక్తి ఉరివేసుకొని చనిపోయి ఉండడాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే తాలూకా సిఐ కళా వెంకటరమణ ఎస్ఐ చంద్రమోహన్ సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతదేహం బాగా కుళ్లిపోయి గుర్తుపట్టలేని విధంగా ఉండడంతో పోలీసులు పంచదాంబ నిర్వహించి పోస్టుమార్టం కోసం స్థానిక ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు. మృతుడు ఎవరినైతే తెలియ లేకపోవడంతో పోలీసులు కేసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

సులభమైన పద్ధతిలో ఆంగ్ల వ్యాకరణం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: కడప నగరంలోని కొండాయపల్లిలో గల జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ కార్య దర్శి అమీరుద్దీన్ గారి పర్యవేక్షణలో నిర్వహి స్తున్న సమ్మర్ క్యాంపు నందు సులభమైన పద్ధతిలో ఆంగ్ల వ్యాకరణాన్ని ఎలా నేర్చుకోవాలి అనే పాఠాన్ని ఆంగ్ల ఉపాధ్యా యురాలు మరియు యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ డి రూత్ ఆరోగ్య మేరి బోధించారు. సులభమైన పద్ధతిలో ఆంగ్ల వ్యాకరణం విద్యార్థుల కోసం ఈ వేసవి శిబిరంలో నేర్పించడం జరుగుతోంది. విద్యార్థులకు ఆంగ్ల వ్యాకరణం యొక్క ప్రాముఖ్యత గురించి కొన్ని ముఖ్యమైన విష యాలను తెలియజేయడమైనది .స్పష్టమైన కమ్యూనికేషన్ కొరకు మంచి వ్యాకరణం విద్యార్థులకు వారి ఆలోచనలు మరియు అభిప్రాయాలను మాట్లాడడంలో మరియు రాయడంలో స్పష్టంగా మరియు కచ్చితంగా వ్యక్తీకరించడానికి సహాయపడుతుంది. సరైన వ్యాకరణం లేకుండా వాక్యాలు గంద రగోళంగా మారవచ్చు లేదా ఊహించని

అర్థాలను కలిగి ఉండవచ్చు. సమర్థవం తమైన రచన చేయుటకు బాగా నిర్మాణా త్మకమైన వ్యాసాలు నివేదికలు మరియు ఇతర విద్యా సంబంధిత పనులు రాయడా నికి బలమైన వ్యాకరణం ప్రాథమికమైనది. ఇది విద్యార్థులు వారి ఆలోచనలను తార్కికంగా నిర్వహించడానికి మరియు వాటిని నమ్మశక్యంగా అందించడానికి అను మతిస్తుంది. మాట్లాడే ఆంగ్లం కొన్నిసార్లు మరింత సరళంగా ఉండగలిగినప్పటికీ వ్యాకరణం పై మంచి అవగాహన విద్యార్థులకు మరింత నమ్మకంగా మరియు సరిగ్గా మాట్లాడటానికి సహాయపడుతుంది .ఆంగ్లభాష పరీక్షలలో వ్యాకరణం తరచుగా నేరుగా అంచనా వేయబడుతుంది. భవిష్య త్తులో ఈమెయిలు నివేదికలు లేదా ప్రెజెం టేషన్లలో వృత్తిపరమైన కమ్యూనికేషన్ కోస ం బలమైన ఆంగ్ల వ్యాకరణం చాలా కీల కము. తాము ఆంగ్లాన్ని సరిగా ఉపయో గించగలమని తెలుసుకోవడం విద్యార్థుల కమ్యూనికేషన్ సామర్థ్యాలపై వారి ఆత్మవి శ్వాసాన్ని పెంచుతుంది ఇది తరగతిలో, వెలుపల మరింత చురుగ్గా పాల్గొనడానికి వారిని ప్రోత్సహి స్తుంది. కాబట్టి ఆంగ్ల వ్యాకరణం విద్యార్థులు నేర్చుకోవడం చాలా ముఖ్యమైన అంశమని అందువలన ఈ సమ్మర్ క్యాంపులో విద్యార్థులకు ఆంగ్ల వ్యాకరణం నేర్పించడం జరుగుతున్నదని ఆమె అన్నారు. విద్యార్థులు చక్కగా పాల్గొని సరైన సమయంలో వారి ప్రతిస్పందన తెలియజేశారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్య లో విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన డిప్యూటీ లైబ్రేరియన్ ఇ. పవన కుమార్, సుబ్రహ్మణ్యం, జేమ్స్, గౌస్, సుబ్బమ్మ, రమణ తదితరులు పాల్గొన్నారు.

బాలికల భవితకు కిశోరివికాసం

విశాలాంధ్ర-గాలివీడు: బాలికల రక్షణ,వారి అభివృద్ధికి కిశోరి వికాసం ఎంతగానో ఉప యోగపడుతుందని సీడీపీఓ పద్మావతి అన్నారు మండలంలోని ప్యారంపల్లి అంగన్వాడీ కేంద్రం లో మంగళవారం కిశోరీ వికాసం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ఈ కార్యక్రమం కింద జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యాన గ్రామ సచివా లయాల్లో ఈ నెల 2 నుంచి వచ్చే నెల 10వ తేదీ వరకూ బాలికలకు 12 అంశాలపై అవగా హన కల్పించనున్నట్లు తెలిపారు. 11 నుంచి 18 సంవత్సరాల లోపు బాలికలను, డ్రాపౌ ట్లను గుర్తించి, గ్రూపులుగా తయారు చేసి, శిక్షణ ఇవ్వనున్నారన్నారు. రుతుక్రమ,పరిశు భ్రత, నిర్వహణ, లైంగిక విద్య, బాల్యవి వాహం, పునరుత్పత్తి, ఆరోగ్యం, బాలల హక్కులు, రక్షణ, పోక్సో చట్టం, కౌమార

దశలో ఐరన్ లోపం, రక్తహీనత, లింగ అస మానత, విద్య, కెరీర్, మార్గదర్శకత్వం, నైపు ణ్యాల ప్రాధాన్యం, సైబర్ మోసాలు, ఆన్లైన్ భద్రత, సమస్యలు, ఆర్థిక నిర్వహణ, కౌమార బాలికల నాయకత్వం, సాధికారిత తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వ హించడం జరుగుతుం దన్నారు. ఈ కార్య క్రమంలో సూపర్వైజర్లు అరుణకుమారి, సోనీ, ఎంఎస్ కే లక్ష్మీదేవి, అంగన్వాడీ టీచర్స్ వినీల రెడ్డి, శారదమ్మ, నాగంాణి, సరోజమ్మ , గ్రామస్థులు మహిళలు పాల్గొన్నారు.

బ్రహ్మంగారి ఉత్సవాలపై అధికారులు పర్యవేక్షణ

- ఘనంగా నరనంది ఉత్సవం
- దర్శనానికి వచ్చిన భక్తులకు క్యూ లైన్ ఏర్పాట్లు

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: పుణ్యక్షేత్ర మైన వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆరాధన గురు పూజ మహోత్సవాలు భక్తులు అధికంగా హాజరవుతారని భక్తులకు వసతులు పైన దర్శనానికి వస్తున్న భక్తులకు భారీ క్యూ లైన్ ఏర్పాట్లును ఆలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ తో కలిసి బ్రహ్మంగారిమఠం ఇన్చార్జి తాహశీల్దార్, జాన్సన్ మండల ఇన్చార్జిఅభివృద్ధి అధికారి, వీర కిషోర్ మైదుకూరు రూరల్ సీఐ శివశంకర్ బ్రహ్మంగారిమఠం ఎస్ఐ శివప్రసాద్ తో కలిసి బ్రహ్మంగారి ఆలయం ఈశ్వరి దేవి మఠం పోలేరమ్మ గుడి, స్వామి నివాసం గృహం కక్కయ్య మఠం బ్రహ్మ సాగర్ రిజర్వాయర్ పరిశీలించారు అనంతరం ఆలయ అధికారులతో కలిసి ఉత్సవాలపై ఆరా తీశారు. భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తులకు మంచినీరు మజ్జిగ ప్యాస్లు కూలర్స్ క్యాలైన్లు ఏర్పాట్లు చేశారు ప్రత్యేకంగా భక్తులు విశ్రాంతి కొరకు నేడు బ్రహ్మంగారి సజీవ సమాధిని నిష్ఠ వహించిన పవిత్ర సుదినము సందర్భంగా భక్తులు అధికంగా వస్తానని వారికి ప్రత్యేకంగా ఏర్పాట్లపై కనిపిస్తున్నామని ఆలయ అధికారు లు అధికారులకు తెలిపారు ఎనిమిదో తేదీ రథోత్సవం కార్యక్రమాలు ఉంటాయన్నారు. అందులో భాగంగానే మంగళవారం తెల్లవారు జాము నుండి వీరబ్రహ్మేంద్ర సుప్రభాతం నా మా సంకీర్తన అభిషేకాలు సహస్ర నామార్చన 10 గంటలకు ఉత్సవం ఉభయ దాతలు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాము ల వారి ఆరాధన నిత్య అన్నదాన విశ్వబ్రాహ్మల సేవసమాజము విజయవాడ రాత్రికి బ్రహ్మం గారు గోవింద మాంబపై నరనంది ఉత్సవం కార్యక్రమంతో పాటు ప్రత్యేకంగా సాంస్కృత కార్యక్రమాలను భక్తులను ఆకట్టుకుండే విధం గా హరికథ కార్యక్రమాలును ఏర్పాట్లు చేశారు.

డీసీసీ బ్యాంక్ చైర్మన్‌కు ఘన సత్కారం

విశాలాంధ్ర-అట్లూరు: కడప ఉమ్మడి జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్‌గా నియమితులైన టిడిపి నాయకులు మంచూరు సూర్యనారా యణ రెడ్డిని శాలువాలతో సత్కరించి ప్రత్యే క అభినందనలు తెలియజేసిన శివయ్య స్వామి, రాగిమాను ప్రతాప్, లాయర్ ప్రసా ద్, ప్రసాద్ (రైస్ మిల్), మస్తాన్, వాసు, లకిడి విజయ్, అట్లూరు మండల క్రియాశీల నాయకులు అరవ శ్రీనివాసులు రెడ్డి, ఈటె మస్తాన్ యాదవ్, బుర్రి రాజా యాదవ్, తుమ్మలపెంట సురేష్ బాబు, తులసి వెం కట శివ, నారాయణ, నిమ్మకాయల శ్రీరా ములు రెడ్డి, వల్లంకుంటు వెంకటరమణ, మెంట నాగేంద్ర, శివ సాయి ఈవెంట్ సా యి, బండారు సురేష్ బాబు తెలుగు దేశం పార్టీ నాయకులు మంగళవారం ఎన్జీవో కాలనీ లోఅయన స్వగృహం లో గజమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీ లో కీలక పాత్ర పోషిస్తున్న సూర్యనారాయణ రెడ్డి ని జిల్లా సహకార బ్యాంకు ఛైర్మెన్‌గా పార్టీ అధిష్ఠానంకు టిడిపి నియోజకవర్గ సమ న్వయ కర్త రితీష్ రెడ్డి, మాజీ ఎంఎల్ఏ విజ యమ్మలు సిఫారసు చేసి ఆయనకు పదవి దక్కేలా చేయడం సంతోషం అన్నారు.

ఆర్థిక సహాయం



విశాలాంధ్ర-నందలూరు: మండలంలోని నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ స్థా నిక బస్టాండ్‌లో నాయి బ్రాహ్మణ వృత్తి చేసు కుంటూ జీవనం సాగిస్తున్న వెంకటరమణ అనారోగ్యానికి గురికావడంతో అతని స్నేహి తులు 50వేల రూపాయల ఆర్థిక సహాయా న్ని మంగళవారం అందజేశారు. వెంకటర మణకు ఐదేవల గుండెపోటుకు గురికావ డంతో, గుండెకు స్టన్స్ వేశారు. విషయం తెలుసుకున్న చిన్ననాటి స్నేహితులు పల్లె మాధవి, అల్లం అశోక్ కుమార్, బోనాసి నరసింహులు, శ్రీధర్,ఆనాల నరసమ్మ, నా గసుబ్బయ్య, గులాం, కట్టా సుబ్బన్న, తది తర స్నేహితులు చందాలు వేసుకుని బాస టగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు.

బ్రహ్మంగారి ఆరాధన ఉత్సవంలో పాల్గొన్న తులసి రెడ్డి

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి మంగళ వారం బ్రహ్మం గారి మఠం లో ఆరాధన ఉత్సవం లో పాల్గొన్నారు. శ్రీ శ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారిని దర్శించు కున్నారు. మఠం ప్రాంగణం లో తిరిగి భక్తుల నడిగి సమస్యలు తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మా ట్లాడుతూ వీర బ్రహ్మం గొప్ప సంఘ సం స్కర్త, భవిష్యత్ దార్శనికుడు,కాలజ్ఞాని అన్నా రు. నోస్టర్ డాం కంటే ముందుగానే భవి ష్యత్తులో జరగబోయే కొన్ని పరిణామాలను స్పష్టంగా చెప్పిన కాల జ్ఞాని అన్నారు. నాలుగు వందల సంవత్సరాల క్రితమే మత సామరస్యాన్ని, కుల సామరస్యాన్ని ప్రభోదించి ఆచరించిన గొప్ప సంఘ సంస్కర్త అన్నారు. దూదేకుల కులానికి చెందిన ముడుమల సిద్దయ్యను శిష్యుడిగా స్వీకరించాడు. చండా లుడైన కక్కయ్యను శిష్యుడిగా స్వీకరించాడు. మహిళా సాధికారిత కు అనాడే పెద్ద పీట వేశాడు. మహిళా విద్యను ప్రోత్సహిం చాడు. మాతృ స్వామ్య వ్యవస్థను నెలకొల్పాడు.తన కూతురు వీర నారాయణమ్మ సంతతి వారిని మఠాధిపతులు గా చేశాడు. క్రీస్తు శకం 1608లో కార్తీక శుద్ధ ద్వాదశి నాడు పరి పూర్ణయ్య,ప్రకృతాంబ అను పుణ్య దంప తులకు జన్మించాడు. ఒక వైపు మహిమలు చూపిస్తూ,మరొక వైపు తత్వాల ద్వారా సమాజం లో చైతన్యం కలిగించాడు. 85 వ ఏట క్రీస్తు శకం 1693 లో వైశాఖ శుద్ధ దశమి నాడు కంది మల్లాయపల్లెలో (బ్రహ్మం గారి మఠం లో)జీవ సమాధి అయ్యారు. ఆయన బోధనలు నేటి సమాజానికి ఎంతో అవసరం. సాయి బాబా జీవించిన షిర్డీని అభివృద్ధి చేసినట్లు బ్రహ్మం గారి మఠాన్ని అభివృద్ధి చేయాలి.ఈ మఠం మనకు వారస త్వంగా సంక్రమించిన ఆస్తి.దీనికి మరిన్ని మెరుగులు దిద్ది భావి తరాలకు అందించా ల్సిన బాధ్యత నేటి తరానికి చెందిన మనమీద వున్నదని తులసి రెడ్డి అన్నారు.

వైకాపా, టిడిపి కూటమి దొందూ దొందే

- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: వైకాపా, టిడిపి కూటమి దొందూ దొందే అని, రాష్ట్రానికి రాహు కేతువులుగా దాపురిం చాయి అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి అన్నారు. బ్రహ్మంగారి మఠం లో మంగళవారం మీడియా సమావేశం లో మాట్లాడుతూ జగన్ అరచేతిలో వైకుంఠం చూపిస్తే చంద్రబాబు కైలాసం చూపిస్తున్నారని అన్నారు.రాష్ట్ర పరిస్థితి పెనం మీదనుండి నిప్పుల పొయ్యిలో పడ్డట్టు తయారైందని అన్నారు.వైకాపా రాష్ట్రాన్ని అప్పుల, అరాచక, ఆటవిక, మద్య,జూద, డ్రగ్,గంజాయి ఆంధ్ర ప్రదేశ్ గా చేసిందన్నారు. కూటమి పాలన అంతకంటే అధ్వాన్నంగా తయారైంది. మండలానికి నాల్గు మద్యం షాపులు,నలభై బెల్టు షాపులు అన్నట్లు మద్యం పాలసీ తయారయింది.పాఠశాలల్లో కూడా డ్రగ్స్,గంజాయి ప్రవేశించాయి.వైకాపా కంటే ఎక్కువ గా అప్పులు చేస్తోంది.ప్రజల పై రు 15485 కోట్ల అదనపు భారం విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో మోపింది. నిరుద్యోగ భృతి ,తల్లికి వందనం,అన్నదాత సుఖీ భవ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఆడబిడ్డ నిధి అమలు కాలేదు. బ్రహ్మంగారిమఠం ఆర్టిసి బస్టాండు మరియు బస్సు షెల్టర్ లేక భక్తులు పడుతున్నారని బ్రహ్మ సాగర్ వద్ద పార్కు పైన రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని అదేవిధంగా గత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాంతాలకు రక్షిత మంచినీటి వరకు కోట్లాది రూపాయలు ఖర్చు చేసిందని ప్రస్తుతం గత ప్రభుత్వంగానే ఎప్పటినుండిప్రభుత్వంగానే రక్షిత ద్వారా గ్రామాలకు సరిగా గ్రామాలకు అందలేక పోతున్నారన్నారు ప్రస్తుతం కొన్ని గ్రామాలకు నీళ్లు పోతున్నాయని వారు తెలిపారు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్నాథ్ రెడ్డి, నాగరాజు, అమర్‌నాథ్ రెడ్డి, రమణ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

బహుజన సంకల్ప సభలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు బెహన్ మాయావతి ఆదేశాలతో రాష్ట్ర అధ్యక్షులు "బందెల గౌతమ్ కుమార్" ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బహుజన సంకల్ప సభలను నిర్వహించబోతున్నారు. ఈనెల 7 వ తేదీ హిందూపురం లో మొదలయ్యి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఈ సభలు జరుగుతాయి కనక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని బహుజనులు బీసీ ఎస్సీ ఎస్టీ ముస్లిం అణగారిన అగ్రకుల పేదలు అందరూ విచ్చేసి ఈ సభలను జయప్రదం చేయాలని కోరుకుంటున్నాము. ఈ సభల ముఖ్య ఉద్దేశం ఏమిటంటే పూలే అంబేద్కర్ కాన్షీరాం రామ్ గార్లు కోరుకొన్న బహుజనులకు రాజ్యాధికారం అందివ్వడానికి మనకు స్వాతంత్ర్యం వచ్చి 78 అయినప్పటికీ ఇప్పటికి ఓటర్లగానే చెయ్యడానికి మొదలైన ఈ బహుజన సంకల్ప సభలకు బహుజనులు పెద్ద ఎత్తున విచ్చేసి జరపబోవు కార్యక్రమాలను ఘనవిజయం చేయాలని అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గంలో.. లిఅన్నమయ్య జిల్లా అధ్యక్షుడు అబ్బవరం యుగంధర్ మాట్లాడారు, అంతేకాకుండా రాష్ట్ర వ్యాప్తంగా జరిగే బహుజన సంకల్ప సభలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా కార్యదర్శి పెదవీటి నరసింహులు తదితరులు ఈ కాయక్రమంలో పాల్గొన్నారు.

తెదేపా సీనియర్ నేత మాజీ ఎం.పి సుగవాసి పాలకొండ రాయుడు కన్నుమూత

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు సుగవాసి పాలకొండ రాయుడు(78) కన్నుమూశారు. గత కొంత కాలంగా శ్వాసకోస సంబంధిత వ్యాధితో ఇబ్బంది పడుతున్నారు. ఈ క్రమంలో బెంగుళూరులోని ఓ ప్రైవేట్ ఆసు పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తుదిశ్వాస విడిచారు. రాజంపేట ఎం.పిగా ఒక మారు రాయచోటి ఎమ్మెల్యేగా నాలుగు సార్లు ఆయన ప్రజలకు సేవలు అందించారు. నాలుగు దశాబ్దాల పాటు రాజకీయ అనుభవం గడించారు. ఆయనకు భార్య, ఇరువురు కుమారులు, కుమార్తె వున్నారు. భార్య గతంలోనే మృతి చెందారు. పాలకొండ్రాయుడు పెద్ద కుమారుడు ఎస్ బాలసుబ్రమణ్యం ఉమ్మడి కడప జిల్లా పరిషత్ ఛైర్మెన్ గా, వైస్ ఛైర్మన్ గా పని చేశారు. రెండవ కుమారుడు ఎస్ ప్రసాద్ బాబు 2014..2019 టిడిపి అధికారంలో ఉన్నప్పుడు టి.టి.డి బోర్డు సభ్యుడుగా పని చేశారు. ప్రస్తుతం తెదేపా లో యాక్టివ్ గా పని చేస్తున్నారు. పాలకొండ్రాయుడు అంత్యక్రియలు గురువారం ఉదయం 9గంటలకు రాయచోటిలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

మంత్రులు సంతాపం

పాలకొండ రాయుడు మృతి పట్ల ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు, విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్, అన్నమయ్య జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి, రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌళిక సదుపాయాలశాఖ మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి, అన్నమయ్య జిల్లా మంత్రి రాష్ట్ర రవాణా, యువజన క్రీడలశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సంతాపం తెలిపారు. పాలకొండ రాయుడు మృతి ఆయన కుటుబంతో పాటు, రాయచోటి నియోజకవర్గ ప్రజలకు, తెలుగుదేశంపార్టీ కార్యకర్తలకు తీరని లోటన్నారు. రాయచోటి ఎమ్మెల్యేగా 4 సార్లు, రాజంపేట ఎం.పి.గా ఒక మారు గెలుపొందిన పాలకొండరాయుడు రాయచోటి ప్రజలతో విడదీయలేని అనుబంధం వుందన్నారు. ప్రజల అభ్యున్నతికి విశేషంగా కృషి చేశారన్నారు. రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థిస్తున్నామన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: పోరుమామిళ్ల ప్రభుత్వ డిగ్రీ కాలేజీ సమీపాన టిప్పర్ బైకును బైకును ఢీకొని తిమ్మారెడ్డి పల్లె గ్రామానికి చెందిన(51) లక్ష్మమ్మ అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. వివరాలలోకి వెళితే తిమ్మారెడ్డి పల్లె గ్రామానికి చెందిన వీరు బద్వేలు కోర్టుకు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. బైకుపై ముగ్గురు ప్రయాణిస్తున్న వీరి బైకును ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ వద్ద టిప్పర్ ఢీకొనడంతో లక్ష్మమ్మ అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందగా ఇద్దరు సురక్షితంగా బయటపడ్డారు. విషయం తెలుసుకున్న పోరుమామిళ్ల ఎస్ఐ కొండారెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

ఈనెల12 నుంచి అన్నమయ్య 617వ జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర-రాజంపేట: పద కవితా పితా మహుడు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి పరమ భక్తుడు అన్నమాచార్యుల 617 వ జయంతి మహెూత్సవాలు ఈనెల 12వ తేదీ నుంచి 14వ తేదీ వరకు అటు అన్నమయ్య జన్మస్థలి తాళ్లపాక గ్రామంలో, ఇటు అన్నమయ్య 108 అడుగుల విగ్రహం వద్ద మూడు రోజులు పాటు నిర్వహిం చనున్నట్లు తాళ్లపాక ఆలయాల ఇన్స్పెక్టర్ బాలాజీ తెలిపారు. ఇందులో భాగంగా 12 వ తేదీ ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు అన్నమాచార్య ప్రాజెక్టు కళా కారులచే గోష్టి గానం, సప్తగిరి సంకీర్తనలు, నగర సంకీర్తన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు శ్రీవారి కల్యాణం ఉంటుందని తెలిపారు. సాయంత్రం 6 గంటల నుంచి సాంస్కృతి కార్యక్రమాలు ఉంటాయన్నారు. అదేవిధంగా 13, 14 తేదీలలో అన్నమయ్య జన్మస్థలి తాలపాక లో 108 అడుగుల విగ్రహం వద్ద సాయంత్రం 6 గంటల నుంచి 8:30 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.కావున భక్తులందరూ పెద్ద ఎత్తున ఈ ఉత్సవాలకు హాజరై అన్నమయ్య జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

మా భూమిని మాకు ఇప్పించండి మహాప్రభో..

- జిల్లా కలెక్టర్‌కు దళిత కుటుంబం వేడుకోలు

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: సర్వేనెంబర్ 707-23 లో ఉన్న 1.10 ఎకరాలు నా తండ్రి ద్వారా వారసత్వంగా వచ్చిన భూమిని కొంతమంది అక్రమంగా ఆన్ లైన్ చేయించుకున్నారని,మా భూమిని మాకు ఇప్పించి పుణ్యం కట్టుకోండి మహాప్రభో అంటూ అన్నమయ్య జిల్లా పరిధిలోని సుండుపల్లి మండలం పొలిమేరపల్లి గ్రామం తూర్పుమాలపల్లికు చెందిన మద్దెల కొండయ్య భార్య కొండమ్మ,కుమారుడు వీరనాగయ్యలు అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ కు ఇచ్చిన వినతి పత్రంలో వేడుకున్నారు.ఫిర్యాదు మేరకు వివరాలలోకి వెళితే సుండుపల్లి మండలం పొలిమేరపల్లి గ్రామం పొలంలోని సర్వేనెంబర్ 707-23 లో తన అనుభవంలో ఉన్న 1.10 ఎకరాల భూమిని తూర్పుమాలపల్లికు చెందిన మద్దెల కొండయ్య సాగు చేసుకుంటూ ఉండేవాడు.అయితే కొండయ్య ఆ భూమికి ఎటువంటి ఆన్ లైన్ చేయించుకోలేదు.ఈ క్రమంలో ఆయన మరణానంతరం ఆయన కుమారుడు మద్దెల వీరనాగయ్య తన తండ్రి ద్వారా వారసత్వంగా వచ్చిన భూమిని ఆన్ లైన్ చేయించుకునేందుకు గానూ రెండు సంవత్సరాల క్రితం అనుభవంలో ఉన్న భూమి సర్వే చేసేందుకు సర్వేయర్ ను పిలచి సర్వే చేస్తుండగా ఆ భూమి మాదంటూ మద్దెల రెడ్డయ్య తగ్గిపోవడం కాకుండా సర్వేర్లు అక్కడ నుంచి పంపించి వేసి విఆర్ఓ బసయ్యతో కలిసి భూమిని బీడు పెట్టేటట్లు చేసి అందులో ఉన్న మామిడి చెట్లు

చనిపోయిన తర్వాత మద్దెల వీరనాగయ్యకు తెలియకుండానే రెవెన్యూ అధికారులు సెక్షన్ 22 ఏ కింద ఆ భూమిని మద్దెల రెడ్డయ్య తండ్రి మద్దెల రామయ్య పేరుతో భూమి రిజిస్టర్ అయ్యేవిధంగా అక్రమంగా ఆన్ లైన్ చేయించారని ఫిర్యాదులో వివరించారు.అయితే ఆ భూమికి సంబంధించి ఎటువంటి ఆధారాలు లేకపోయినా ఫ్రీహెూల్డ్ అయ్యేవిధంగా ఎలా చేశారో తెలియడం లేదన్నారు.గత కొన్నేళ్లుగా తమ ఆధీనంలో ఉన్న భూమికి వారి వద్ద ఎలాంటి ఆధారాలు లేకపోయినా వీఆర్వో బసయ్య కూడా ముడుపులకు ఆశపడి వారి వైపే మాట్లాడుతున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ విషయంపై రెవెన్యూ అధికారులను పలుమార్లు అడిగిన వారు పట్టించుకోవడంలేదని,తన భూమిని అక్రమంగా ఆన్ లైన్ చేయించుకున్న మద్దెల రెడ్డయ్య తన మనుషులతో కలిసి నాపై దౌర్జన్యం చేయడమే కాకుండా కిడ్నాప్ చేసి దాడికి పాల్పడ్డాడని మద్దెల వీరనాగయ్య ఫిర్యాదులో తెలియజేశారు.ఈ భూమియే కాకుండా సర్వేనెంబర్ 707-6 లో గల 3.60 ఎకరాల భూమిలో మాకు దారి ఉండేదని ఆ దారిని కూడా మాకు లేకుండా చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఆ దారి కోసం కూడా ఎన్నోసార్లు రెవెన్యూ అధికారులకు అర్జీలు పెట్టినా సమస్య తీరలేదన్నారు.ప్రస్తుతం మద్దెల రెడ్డయ్య గల్ఫ్ దేశం వెళ్లాడని,కానీ అతని తండ్రి మద్దెల రామయ్య అతని అనుచరులు నన్ను చంపడానికి ప్రయత్నిస్తున్నారని ఫిర్యాదులో వివరించారు.వారి వలన నాకు ప్రాణహాని ఉందని,ఈ సమస్యల గురించి మండల తహసిల్దార్ కు విన్నవించుకుంటే వారు కూడా నన్ను మెడ పట్టుకొని తోచేస్తానని,నాతో వాగ్వాదానికి దిగుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఒక మండల అధికారిగా ఉండి తహసిల్దార్ నా సమస్యను పరిష్కరించకుండా నేను ఇచ్చిన అర్జీలను కూడా పట్టించుకోవడం లేదన్నారు.భూ సమస్యపైన రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేస్తే వారు భూమి దగ్గరికి మమ్మల్ని పిలవకుండానే ఫోన్ కు మెసేజ్ పంపిస్తూ అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తన భూమిని అక్రమంగా ఆన్ లైన్ చేయించుకున్న వారిపై జిల్లా ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకొని తన భూమిని తనకు ఇప్పించకపోతే కలెక్టర్ కార్యాలయం ఎదుట మాకు ఆత్మహత్య తప్పదని ఆవేదన వెలబుచ్చారు.కావున తన తండ్రి ద్వారా వారసత్వంగా సంక్రమించిన భూమిని నాకు తెలియకుండా అక్రమంగా ఆన్లైన్ చేసుకుని ఫ్రీ హెూల్డ్ యాక్ట్ 2023 కింద నమోదు చేసిన వీఆర్వో బసయ్య,మండల తహసిల్దార్,సర్వేయర్ లపై జిల్లా ఉన్నతాధికారులు విచారించి నాకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదులో మద్దెల కొండమ్మ ఆమె కుమారుడు మద్దెల వీరనాగయ్యలు వేడుకున్నారు.అలాగే భూమి సమస్య విషయంలో తనపై దాడి చేసిన మద్దెల పెద్ద రెడ్డయ్య,పెద్దవీటి చంద్రశేఖర్ లపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఫిర్యాదులో విజ్ఞప్తి చేశారు.

సమ్మర్ క్యాంపులో స్పోకెన్ ఇంగ్లీష్

విశాలాంధ్ర-యర్రగుంట్ల: స్థానిక శాఖ గ్రంథాలయంలో మంగళవారం సమ్మర్ క్యాంపులో భాగంగా స్టోరీ రీడింగ్, స్పోకన్ ఇంగ్లీష్, మ్యూజికల్ చైర్స్ కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిని ఉమాదేవి, ఉపాధ్యాయులు, పాఠకులు పాల్గొన్నారు.

పారిశుధ్యం పనుల పరిశీలన

విశాలాంధ్ర-యర్రగుంట్ల: మండల పరిధిలోని కలమల్ల గ్రామంలో మంగళవారం ఎంపీడీవో వెంకటరమణయ్య పారిశుధ్యం పనులను పరిశీలించారు. ఇంటింటి చెత్త సేకరణపై ఆయన ఆరా తీయడంతో పాటు కార్యదర్శికి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ఎంపీడీవో ఉపాధిహామీ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి కూలీలతో మాట్లాడారు.

షర్మిలమ్మకు పులివెందుల కాంగ్రెస్ నాయకుల సంఘీభావం

విశాలాంధ్ర-పులివెందుల: వైజాగ్‌లో విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం రిలే నిరాహార దీక్ష చేపట్టిన ఏపీ పిసిసి చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డికి పులివెందుల కాంగ్రెస్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఆ మేరకు షర్మిలమ్మకు మద్దతుగా మంగళవారం దీక్షలో కూర్చున్నారు. షర్మిలా రెడ్డికి మద్దతు తెలిపిన వారిలో పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి ,జమ్మలమడుగు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి సింగం.శివ మోహన్ రెడ్డి, ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి షేక్.ఇర్ఫాన్ బాషా, కమలాపురం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మిగడ.అశోక్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.

పుష్పగిరిలో చెన్నకేశవ స్వామి హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-పులివెందుల: వల్లూరు మండలం పుష్పగిరి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల్లో రూ 7.59 లక్షల ఆదాయం వచ్చిందని ఆలయ ఈవో శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం హుండీ, చందాలు, సేవా టికెట్ల ద్వారా వచ్చిన నగదును లెక్కించారు. గతంలో పోల్చుకుంటే ఈసారి పుష్పగిరి బ్రహ్మోత్సవాల సందర్భంగా హుండీ ఆదాయం పెరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా దేవాదాయ శాఖ కమిషనర్ జి.మల్లికార్జున ఆలయ ధర్మకర్త వెంకటసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతో ఆరోగ్యం

విశాలాంధ్ర-యర్రగుంట్ల: పరిసరాలు, నివాస గృహాలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం ద్వారా తమ ఆరోగ్యాలను పరిరక్షించుకోవాలని డా.జ్యోత్స్న పిలుపునిచ్చారు. మంగళవారం ఆమె మండల పరిధిలోని పోట్ల దుర్తి గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో కిశోరి వికాసం, వేసవి శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. బాలికకు రుతుస్రావం, పరిశుభ్రత, బాల్య వివాహాలు, వాటి వలన ఏర్పడే దుష్పరిణామాల గురించి జ్యోత్స్న వివరించారు. ఈ కార్యమ్రంలో పీహెచ్‌సీ సూపర్‌వైజర్ ఓబులేసు, హెచ్‌ఈఓ రవిశంకర్, రాజు, రాణి, ఏఎన్‌ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

మేము సైతం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అంత్యక్రియలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగరంలోని అంగడి వీధిలో లక్ష్మి అనే మహిళ అనారోగ్యంతో మృతి చెందిందనీ ఆమెకు బంధువులు ఎవరూ లేకపోవడంతో మరియు ఆమె భర్త నాగరాజు, తన భార్యకు అంత్యక్రియలు చేయడానికి ఆర్థిక స్తోమత లేదని, మేము సైతం సేవా సంస్థను సంప్రదించారని సంస్థ ప్రతినిధి అయ్యవారయ్య తెలిపారు. అతని విజ్ఞప్తి మేరకు ఆమెను తమ ఆత్మబంధువుగా భావించి మంగళవారం మేము సైతం సేవా సంస్థ కడప. వారి ఆధ్వర్యంలో మోచంపేటలోని స్మశాన వాటికలో, హిందూ సాంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు చేయడం జరిగిందనీ తెలిపారు. ఈ అంత్యక్రియల కార్యక్రమంలో రాము, రామరాజు, షామియానా సురేష్, నరసింహ, నాగేశ్వరరావు, శివరాం, గురువయ్య, మొదలగువారు పాల్గొన్నారు.

రోడ్డుమీద మురికి నీరు రోగాలతో ప్రజలు

విశాలాంధ్ర-బద్వేలు: నియోజకవర్గంలో గోపవరం మండలం బెడుసుపల్లి పాఠశాల సమీపంలో రోడ్డుమీద మురికి నీరు నిల్వ ఉండడంతో తిరగాలంటే ప్రజలు భయపడే పరిస్థితి ఉంది రోడ్డు మీద మురికి నీటిని శుభ్రం చేయాలని ఎన్నిసార్లు పంచాయతీ అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకోవడంలేదని మూరికినీరు నిల్వ ఉండటం వల్ల గ్రామాల్లో దోమలు ఎక్కువగా ఉండటం వలన అనేక అంటు వ్యాధుల ప్రబలుతున్నాయని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. రోడ్డుమీద నీరుఉండటంతో అక్కడ పాచిపెట్టి వాహనదారులు ఇబ్బందులుపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్కడ నీరు నిల్వ ఉండకుండా శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఏఐటీయూసీ జిల్లాస్థాయి శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

- ఏఐటియుసి జిల్లా కార్యదర్శి సికిందర్

విశాలాంధ్ర-రాజంపేట: ఈనెల 10,11వ తేదీల్లో రెండు రోజుల పాటు మదనపల్లి లో జరగనున్న ఏఐటీయూసీ జిల్లా స్థాయి శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సికిందర్ తెలిపారు. మంగళవారం రాజంపేట స్థానిక ఏఐటీయూసీ కార్యాలయం వద్ద శిక్షణా తరగతుల కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులను ఏఐటియుసి నాయకులను సైద్ధాంతికంగా, అభ్యుదయంగా, రాజకీయంగా మానసికంగా ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడేందుకు ఈ శిక్షణా తరగతులు దోహద పడతాయన్నారు. ఈ రెండు రోజులు పాటు జరిగే శిక్షణా తరగతులకు ఏఐటీయూసీ రాష్ట్ర నాయకత్వం, మేధావి వర్గం హాజరవుతారన్నారని తెలిపారు. కేంద్రంలో, రాష్ట్రంలో కార్మికుల హక్కులు కాలరాస్తున్న ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడాలని కార్మికులకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. దేశంలో నరేంద్ర మోడీ ఏమో సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 26 వేల రూపాయలు వేతనం వ్వాలని ఏఐటీయూసీ ఇతర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తున్నా మోడీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కార్మికులకు చట్టబద్ధత కల్పించాలని, మున్సిపల్ కార్మికులందరికీ ఒకటే వేతనం ఇవ్వాలి, మెడికల్ రంగంలో పనిచేసే కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ చెల్లించాలని, ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆశ అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని, హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, లారీ డ్రైవర్లు మరణిస్తే వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికుల పై కూటమి ప్రభుత్వం దౌర్జన్యాల్ని ఆపాలని అన్నారు, రాష్ట్రంలో అసెంబ్లీ సమావేశంలో కుటుంబ ప్రభుత్వం ఎక్కడ కూడా కార్మికుల పక్షాన ఆలోచించలేదని, కార్మికులకు బడ్జెట్ కేటాయించడానికి తీవ్రంగా ఖండిస్తున్నాం అని తెలిపారు. ప్రతిపక్షంలో ఇచ్చినటువంటి హామీలన్నీ కూటమి ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు, రమణ ఏఐటీయూసీ రాజంపేట నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, ఉప్పు చంద్ర, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు సురేష్, పెంచలయ్య, చందు, మల్లయ్య, రాజంపేట బజారి హమాలి యూనియన్ నాయకులు రమేష్, కృష్ణ, కోంటి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కిషోరి వికాసంలో బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: కిషోరి వికాసంలో బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని పి.డి. గొర్ల ఉమాదేవి పేర్కొన్నారు. కిషోరి వికాసం వేసవి క్యాలెండర్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిషత్ సభా భవనంలో ఆమె సీడీపీవో పద్మావతి, అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లు, మహిళా సంరక్షణ కార్యదర్శి లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పి.డి.ఉమాదేవి మాట్లాడుతూ పిల్లలు ఉపయోగించాల్సిన సానిటరీ పాడ్స్ చాలా రకాలు మార్కెట్లో దొరుకుతున్నాయని, వాటిల్లో కాటన్ క్లాత్‌లు వాడుతున్న వారు వాటిని శుభ్రంగా ఉతికి ఎండలో ఆరబెట్టి పూర్తిగా ఆరిన తర్వాత మాత్రమే వాడాలని అలాగే వాటిని ఒకటి లేదా రెండు సార్లు కంటే ఎక్కువ వాడకపోవడం మంచిదన్నారు. అనంతరం సిడిపిఓ పద్మావతి మాట్లాడుతూ సానిటరీ ఫ్యాట్స్ ప్రతి నాలుగు గంటలకు లేదా ఆరు గంటలకు మార్చుకోవాలని, అలాగే తీసేసిన ప్యాడ్స్ ను మడిచి డస్ట్ బిన్ లో వేయాలి, లేదంటే కాల్చివేయాలన్నారు. ప్యాడ్స్ మార్చుకున్న తర్వాత చేతులను శుభ్రంగా కడుక్కోవాలన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించి మంచి ఆహారాన్ని తీసుకోవాలన్నారు. కిషోర్ బాలికల సమయంలో వస్తున్నటువంటి మార్పులలో సందేహాలు ఉన్నా ఇంట్లో పెద్దలను కానీ దగ్గరలో ఉన్న ఏఎన్‌ఎంని కానీ సంప్రదించాలన్నారు. ప్రతీ తల్లిదండ్రులు ఆడపిల్లకు 18 సంవత్సరాలు నిండితేనే పెళ్లిళ్లు చేయాలి కానీ బాల్య వివాహాలు చేయకూడదన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పి.డి.గొర్ల ఉమాదేవి, సీడీపీవో పద్మావతి, సుపర్వైజర్లు, అంగన్వాడీలు , కార్యకర్తలు పాల్గొన్నారు.

అంధకారంలో వైఎస్సార్ అర్కిటెక్చర్ విశ్వవిద్యాలయ విద్యార్థుల భవిష్యత్

- ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: వైసిపి అధినేత జగన్ నిర్వాకంతో కడప వైఎస్సార్ అర్కిటెక్చర్ విశ్వవిద్యాలయ విద్యార్థుల భవిష్యత్ అంధకారం అలముకుందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా 2020లో ఎలాంటి అనుమతులు లేకుండానే యూనివర్సిటీని అప్పటి జగన్ ప్రభుత్వం ప్రారంభించిం దన్నారు. భారతి సోదరుడిని రిజిస్ట్రార్ నియ మించి ,తమ కార్యకర్తలకు ఉద్యోగాలు కల్పి ంచేందుకు హడావిడిగా ఆగమేఘాల మీద అప్పట్లో యూనివెర్సిటిని నాటి ముఖ్య మంత్రి జగన్ ప్రారంభించారని తెలిపారు. జూన్‌కు మొదటి బ్యాచ్ విద్యార్థుల కోర్స్ ముగుస్తున్నా యూనివర్సిటీకి ఆర్కిటెక్చర్ కౌన్సిల్ అఫ్ ఇండియా అనుమతి ఇవ్వలేదని ఆరోపించారు. అధికారంలో వున్న నాలుగేళు అనుమతులకు దరఖాస్తు కూడా జగన్ ప్రభుత్వం చేయలేదన్నారు. యూనివర్సిటీని ఎవరు ప్రారంభించినా విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా సమస్యను పరిష్కరించాలని మంత్రి నారా లోకేష్‌ను కోరినట్లు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి వెల్లడించారు.

కడప ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజా దర్బార్



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి, మంగళవారం ఆమె నివాసంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి తో కలిసి నిర్వహించిన ప్రజా దర్బార్ నిర్వహించా రు. సమస్యల పరిష్కారం కోసం కడప నియోజకవర్గ ప్రజలు నుంచి ఎమ్మెల్యే వినతులు స్వీకరించి, పరిశీలించి అత్యవసరంగా స్పందించాల్సిన అంశాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుం దని, సమస్యల బాధితులు ప్రజాదర్బాల్లో సమస్యలు పరిష్కరించుకోవాలని ఆమె చెప్పారు.

కౌమార బాలికల అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-రాజంపేట: కూచివారి పల్లె గ్రామ పంచాయతీ లోని ఎన్ టీ ఆర్ కాలనీలో మహిళా పోలీసులు పావని, రోజా, అంగన్వాడీ సూపెర్వైసర్ సుబ్బలక్షుమ్మ ల ఆధ్వర్యంలో మంగళవారం కౌమార బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌమార బాలికల సాధికారతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళుతుందని తెలిపారు. కౌమార బాలికల సాధికారత లక్ష్యంగా వేసవి సెలవులలో ఈ నెల 2 వ తేదీ నుండి జూన్ 10వ తేదీ వరకు వివిధ శిక్షణా కార్యక్రమాలను కౌమార బాలికలకు అందిస్తున్నట్లుగా పేర్కొన్నారు. ఇందులో భాగంగా కౌమార బాధితులకు విద్య యొక్క ప్రాముఖ్యత, సంపూర్ణ ఆరోగ్యం, రుతు పరిశుభ్రత, పౌష్టికాహారం, మానవ అక్రమ రవాణా, ఫోక్సో చట్టం, బాల్యవివాహాల నిషేధ చట్టం, ఆత్మరక్షణ, యోగ మరియు జీవనోపాధి అవకాశాలు, సైబర్ మరియు ఆన్లైన్ భద్రత, ఆర్థిక నిర్వహణ వంటి అంశాల గురించి వివరించారు. కౌమార బాలికలు పై విషయాలు అవగతం చేసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, కౌమార బాలికలు పాల్గొన్నారు.

త్వరలో టిడ్కో గృహాలు లబ్ధిదారులకు అందిస్తాం: ఎమ్మెల్యే ఆది

విశాలాంధ్ర-జమ్మలమడుగు: మండల పరిది లోని గూడెం చెరువు పంచాయతీలో ఉన్న టీడ్కో గృహాల సముదాయం లబ్ధిదారులకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలతో వీలైనంత త్వరగా పూర్తి చేసి టిక్కో గృహాలను అప్పజెప్పేందుకు కృషి చేస్తున్నామని ప్రభుత్వ విప్, జమ్మలమడుగు శాసన సభ్యులు ఆదినారాయణ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం టీడ్కో గృహాల నముదా యాలను ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలతో కలిసి అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది నారాయణరెడ్డి మాట్లాడుతూ త్వరగా పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు పూర్తి చేయాలని లబ్ధిదారులకు త్వరలోనే వారికి మంజూరైన అపార్ట్మెంట్లు అందజేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. పేదల సొంతింటి కల సాకారం చేసేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ యూత్ నాగేశ్వర్ రెడ్డి,ఎన్డీఏ కూటమి నాయకులు నవనీశ్వర్ రెడ్డి, దండే శేషారెడ్డి, స్థానిక నాయకులు అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

నవధాన్యాల సాగు విధానంపై రైతుల ఆశలు

విశాలాంధ్ర-లింగాల: నవధాన్యాల సాగు విధానంతో రైతులలో కొత్త ఆశలు చిగిరిస్తున్నాయి. ఆ మేరకు లింగాల మండలంలోని అంబకపల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయానికి మరో అడుగు ముందుకు పడింది. గ్రామానికి చెందిన బాదుల్లాబీ అనే రైతు పొలంలో పిఎండిఎస్ (నవధాన్యాల పద్ధతి) విధానాన్ని అమలు చేశారు. మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి సూచనలతో ఆయన పొలంలో 30 రకాల విత్తనాలను, ఒక్కొక్కటి 30 కేజీల చొప్పున విత్తనం వేశారు. ఈ విధానం ద్వారా భూమిలో ఉన్న సూక్ష్మజీవులు చైతన్యవంతమవుతాయని, వాటి ద్వారా ప్రధాన పంటకు అవసరమైన పోషకాలు అందుతాయని భాస్కర్ రెడ్డి తెలిపారు. ఇది ఎరువుల అవసరాన్ని తగ్గించడంతో పాటు, భూమిని సహజంగా మెత్తబరిచే లక్షణం కలిగి ఉందన్నారు. ఖాళీగా ఉన్న భూముల్లో ఈ విధానాన్ని అమలు చేస్తే ఫలితాలు మెరుగ్గా ఉంటాయని ఆయన తెలిపారు. భూమిని 365 రోజులు ఎండకు గురికాకుండా కాపాడటం వల్ల అందులోని పోషకాలు నశించకుండా ఉండి, దిగుబడి మెరుగవుతుందని భాస్కర్ రెడ్డి వివరించారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ యూనిట్ ఇంచార్జ్ జయ నాయక్, నేషనల్ ఫెసిలిటేటర్ జోషఫ్, ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ బదుల్లబి పాల్గొన్నారు.

మీపై వచ్చిన వార్తలపై వివరణ ఇవ్వకుండా వార్తాపత్రికలపై విమర్శలు చేయడం సరికాదు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: మీపై వచ్చిన వార్తలను పక్కనపెట్టి కేవలం పత్రికలు మీడియాపై విమర్శలు చేయడం సరికాదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి జయచంద్ర రెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం మాజీ ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజద్ భాష కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నిక్కచ్చిగా వార్తలు రాస్తూ, ప్రజలకు మీ అవినీతి అక్రమాలు బయట పెడుతుంటే విమర్శలు చేయడం దారుణం అన్నారు. మీపై అన్ని వార్తా పత్రికల్లో, టీవీ చానెల్స్ లో కథనాలు వస్తున్నాయి..కేవలం ఒక పత్రిక పై ఎమ్మెల్యే మాధవి రెడ్డి విమర్శలను ఖండిస్తున్నాం అన్నారు. కడప ప్రజలకు మీరు చేస్తున్న అక్రమాలు ఒక్కోటి బయట పడుతున్నాయి అని భయపడుతున్నారా అని విమర్శించారు. మీరు చేస్తున్న తప్పులు ఎత్తి చూపితే నిరాధార ఆరోపణలు తగవన్నారు. మీరు ఏదైనా ఆరోపణలు చేసే ముందు తెలుసుకుని విమర్శలు చేస్తే బాగుంటుందన్నారు. చెరువు భూమిలో వెంచర్లు వేస్తున్నారని స్థానికులే ఫిర్యాదు చేశారు. 300 ట్రిప్పుల గ్రావెల్ ఎక్కడి నుండి తీసుకుని వచ్చారని విమర్శించారు. కడప నగరంలో ఎమ్మెల్యే అనుచరులు బహిరంగంగా అవినీతికి పాల్పడుతున్నారని బెదిరింపులకు దిగుతున్నారని అటువంటి వారిపై మీరు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. బిల్డింగ్

యజమానులు దగ్గర లక్షలాది రూపాయలు డిమాండ్ చేస్తున్నారు ఈ విషయం అందరికీ తెలిసినప్పటికీ బహిరంగంగా కొన్ని ఛానల్ లలో వచ్చినప్పటికీ అటువంటి వారిపై ఏమి చర్యలు లేవన్నారు. మీ అనుచరులను అదుపులో పెట్టుకోలేక మీడియా పై అక్కసు కక్కడం దారుణం.అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దాసరి శివప్రసాద్ కార్పొరేటర్ శ్రీరంజన్ రెడ్డి, శంకరాపురం సింధు తదితరులు ఉన్నారు.

ముఖద్వారం పనుల్లో నాణ్యత పెంచుతున్న ఆనంద్ యాదవ్

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: మండలం మైసూరువారిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మామిడికాయల యార్డు సమీపంలో ఉన్న శ్రీశ్రీశ్రీ వేణుగోపాల్ స్వామి ఆలయం ముఖద్వారం పనులలో నాణ్యత పెంచడానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి బత్తిన ఆనంద్ యాదవ్ తానే స్వయంగా ముఖద్వారం పనులలో రంగ ప్రవేశం చేశారు. ముఖద్వారానికి నీళ్లు పట్టి పటుత్వాన్ని పెంచుతున్నారు.కొంత మంది శ్రీవేణుగోపాల్ స్వామి భక్తుల సహయ సహకారాలతో పనులు శరవేగంగా జరుగుతున్నాయి.ముఖద్వారం పనుల దగ్గర నిలబడి పనులు చేయిస్తున్న ఆనంద్

యాదవ్ ను కిసాన్ మోర్చా అన్నమయ్య జిల్లా అధ్యక్షులు దాసరాజు జయప్రకాష్ నారాయణవర్మ, వర్క్ ఇన్స్పెక్టర్ మస్తాన్, ఎంపిటిసి పందేటి జనార్దన్ రాజు తదితరులు అభినందిస్తూ ముఖద్వారం పనులను పర్యవేక్షించారు.

నేడు చెన్నూరులో ఉచిత మెగా వైద్యశిబిరం

- ప్రముఖ ఐవిఎఫ్ స్పెషలిస్ట్ డా॥ప్రమోద

విశాలాంధ్ర-చెన్నూరు: ఉచిత స్త్రీ వ్యాధులు, సంతాన సాఫల్య మెగా వైద్య శిబిరాన్ని ఈనెల 7వ తేదీన చెన్నూరులోని నిస్సి ఫిజియోథెరపి క్లినిక్‌లో నిర్వహిస్తున్నట్లు ప్రముఖ సంతాన సాఫల్య వైద్య నిపుణులు డాక్టర్ వై.ప్రమోద తెలిపారు.7వ తేదీన బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మాతృశ్రీ ఐవిఎఫ్ క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం జరుగుతుందన్నారు.ఈ శిబిరంలో మహిళలకు సంబంధించిన అన్ని వ్యాధులకు ఉచితంగా చూస్తామని చెప్పారు.అలాగే సంతానం లేక బాధపడుతున్న దంపతులకు కూడా డాక్టర్ కన్సల్టేషన్ ఉచితమన్నారు. తమ వంతు సామాజిక బాధ్యతతో శిబిరాలను ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సంతాన లేమితో బాధపడుతున్న దంపతులకు ఉచితంగా కౌన్సిలింగ్ ఇచ్చి వారి సందేహాలను నివృత్తి చేస్తామన్నారు. శిబిరానికి

వచ్చేసే స్త్రీలు, గర్భిణీలు, సంతానలేమి దంపతులు తమ వెంట పాత రిపోర్టులను తీసుకురావాలన్నారు. శిబిరానికి వచ్చిన వారికి 30 రోజుల వరకు మాతృ శ్రీ ఐవిఎఫ్ క్లినిక్ లో ఉచిత ఓపీ సౌకర్యం ఉంటుందని తెలిపారు.అవసరమైన వారికి మందులను ఉచితంగా ఇస్తామని తెలిపారు.కావున చెన్నూరు మండలం పరిసర ప్రాంతాల వారు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచిత అపాయింట్మెంట్ కొరకు 9505046850, 9849279800 అనే నెంబర్లను సంప్రదించాలని కోరారు.

ప్రతి ఒక్కరూ రక్త పరీక్షలు చేయించుకోవాలి

విశాలాంధ్ర-వేంపల్లి: ప్రతి ఒక్కరూ రక్త పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ పృథ్వీకుమార్‌రెడ్డి అన్నారు. వేంపల్లి మండలం తాళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు ఫ్రైడే-డ్రైడే ప్రాముఖ్యత గురించి మలేరియా, డెంగ్యూ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ పృథ్వీకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలకు మలేరియా రక్తపూతల టార్గెట్ ను ప్రతి ఆరోగ్య కార్యకర్త పూర్తి చెయ్యాలని,ప్రతి బుధవారం, ప్రతి శనివారం రక్తపూతలు ల్యాబ్‌కు ఇవ్వాలి అని, గ్రామాలలో ప్రజలకు దోమకాటు వల్ల వచ్చు వ్యాధుల గురించి అవగాహన కల్పించాలన్నారు. సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లడుతూ ప్రతి శుక్రవారం సచివాలయం పరిధిలోని ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించాలన్నారు. కార్యక్రమములో హెల్త్ ఎడ్యుకేటర్,షఫి వున్నిస బేగం.సి.హెచ్.ఓ వెంకటరత్నం, యంపి హెచ్.ఈ.ఓ. బాబా ఫక్రుద్దీన్. సూపర్ వైజర్ లు వెంకట లక్ష్మమ్మ, అరుణ దేవి, ల్యాబ్ టెక్నీషియన్ హరి ప్రసాద్, పాల్గొన్నారు.

వైఎస్ షర్మిలా రెడ్డికి సంఘీభావం తెలిపిన సింగం శివ మోహన్ రెడ్డి

విశాలాంధ్ర-జమ్మలమడుగు: ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి మంగళవారం విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం నిరాహార దీక్ష చేపట్టారు. జమ్మలమడుగు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి సింగం శివ మోహన్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని షర్మిలా రెడ్డి కుసంగీభావం తెలిపారు. అనంతరం విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని తెలిపారు. ఆంధ్ర రాష్ట్రంలో ఏపీసీసీ చీఫ్ షర్మిలా రెడ్డి ప్రజల పక్షాన నిలబడి ప్రజల సమస్యల పై పోరాడుతున్నారని తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న

ప్రజా వ్యతిరేక పాలనను ప్రశ్నిస్తున్నది కేవలం షర్మిలా రెడ్డి మాత్రమేనని అన్నారు.ఆంధ్ర రాష్ట్రంలో జనరంజక పాలన అందించాలంటే అది కేవలం వైఎస్ షర్మిలా రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి

విశాలాంధ్ర-జమ్మలమడుగు: జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అవసరమైన అన్ని రకాల వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని ప్రభుత్వ విప్, జమ్మలమడుగు శాసన సభ్యులు ఆదినారాయణ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రఫిక్ పాషా ఆధ్వర్యంలో నూతనంగా డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది నారాయణరెడ్డి మాట్లాడుతూ పేదలకు అవసరమయ్యే అన్ని రకాల వైద్య సేవలు బయట ప్రాంతాలకు, పట్టణ ప్రాంతాలకు

వెళ్లకుండా వీలైనంత త్వరగా ఇక్కడే మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తమ శాయ శక్తుల కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు గోనా పురుషోత్తం రెడ్డి, నవనీశ్వర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

వినియోగదారుల ఇంటికి రేషన్ చేరేలా చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-పులివెందుల: వినియోగదారుల ఇంటికి రేషన్ చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.. అలాగే ఇంటి వద్ద రేషన్ పంపిణీ జరుగుతున్నా ఏ ఒక్క అధికారి స్పందించకపోవడం దారుణం.. పరిస్థితి ఇలాగే కొనసాగితే ముందు ముందు ఆందోళనకు సిద్ధమంటూ వైసిపి పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, అర్బన్ వింగ్ అధ్యక్షులు మారుతి రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు కార్తీక్ , విద్యార్థి విభాగం అధ్యక్షులు పోరెడ్డి జశ్వంత్ రెడ్డిలు హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులివెందులలో ప్రభుత్వం అందించే బియ్యం గింజలు పొందాలంటే కూలీ పనులు చేసుకొనే జీవులకు ఒక్క రోజు కూలీ పోవాల్సిందే అనే చందంగా అధికారులు కార్డు దారులకు బియ్యం పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. గతం ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి తమ ఇంటి వద్దకే వెళ్లి ఎండియు వాహనాల ద్వారా రేషన్ పంపిణీ చేసేవారన్నారుప కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి భిన్నంగా మారాయన్నారు. పులివెందులలో పరిస్థితి మరింత దారుణంగా తయారయ్యిందన్నారు. రేషన్ డీలర్లు తమకు వచ్చిన స్టాక్‌ను ఎండీయు వాహనదారులకు ఇవ్వకుండా అరకొరగా, సమయ పాలన లేకుండా తూతూ మంత్రంగా తమ అనధికార స్టాక్

పాయింట్‌లను రేషన్ షాప్‌లగా మార్చుకుని బియ్యం పంపిణీ చేస్తున్నారన్నారు. కూలి పనులు చేసుకునే వారు రేషన్ పొందాలంటే కచ్చితంగా ఒక్కరోజు సెలవు తీసుకుని రేషన్ షాప్ దగ్గర నిరీక్షించాల్సి ఉందన్నారు. అసలు రేషన్ షాప్ డీలర్లకు రేషన్ పంపిణీ చేయడానికి ప్రభుత్వం అధికారికంగా ఎటువంటి ఉత్తర్వులు జారీ చేయలేదని కానీ ఎండీయు ఆపరేటర్లను జీతం రాకుండా చేస్తాం అంటూ బెదిరించి ఎండీయు ఆపరేటర్లు తమ బయోమెట్రిక్ ద్వారా రేషన్ డీలర్ వద్దే ప్రజల వేలిముద్రలు తీసుకొని రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఇక్కడ ఇంత తతంగం జరుగుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని కనీసం ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి రేషన్ బియ్యం ఇంటి ఇంటికి పంపిణీ జరిగేలా చర్యలు చేపట్టాలని వైఎస్సార్సీపీ తరుపున డిమాండ్ చేశారు.

నేడు వాసవి దేవి జయంతి ఉత్సవం

విశాలాంధ్ర-రామాపురం: మండలంలోని నీలకంఠ రావు పేటలోని అమ్మవారి శాలలో బుధవారం వాసవి కన్యకా పరమేశ్వరి దేవి

జయంతి ఉత్సవం నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బచ్చు చిన్న రెడ్డయ్య తెలిపారు. ఆరోజు మహాగణపతి పూజ మూల ఉత్సవ మూర్తులు శ్రీ చక్ర ము. రుద్ర పంచామృతా భిషేకాలు ఉంటాయన్నారు. రాత్రికి లలిత సహస్రనామ కుంకుమార్చన పూజలు తీర్థ ప్రసాదాలు మహా మంగళహారతి ఉంటాయన్నారు. ఏటా వైశాఖ శుద్ధ దశమి రోజున అమ్మవారి జయంతి ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ ఉత్సవాల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

మహిళా హక్కుల చట్టాలపై అవగాహన కల్పించుకోవాలి

విశాలాంధ్ర-రామాపురం: మహిళా హక్కులు చట్టాలపై 14 నుండి18 వయసునుండే కిషోర్ బాలికలు మహిళ హక్కులు చట్టాలపై అవగాహన పంచుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ హుస్సేనమ్మ సరస్వతి పల్లి జిఎం ఎస్.కె మౌనిక అన్నారు మండలంలోని హసనాపురం పంచాయితీ కొండవాండ్లపల్లి అంగన్వాడి కేంద్రంలో రామాపురం సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ హుస్సేనమ్మ చిట్లూరు సెక్టార్ లోని పుత్తుకూరు పల్లెలో సూపర్వైజర్ సుజాత రెడ్డి ఆధ్వర్యంలో కిశోర వికాసం పై కిశోర్ బాలికలకు రుతుక్రమం పరిశుభ్రత వాటిపై అవగాహన కల్పించారు. అలాగే బండపల్లి కుమ్మర పల్లి రాచపల్లి గ్రామాల్లో కూడా వికాసంపై ర్యాలీ నిర్వహించారు. సరస్వతి పల్లె పంచాయతీ ఉడుం వారిపల్లి లో బుధవారం అంగన్వాడీ కేంద్రంలో 14 నుండి 18 మధ్య వయసుగల బాలికలు కిషోర్ బాలికలు వికాసం పై మహిళా హక్కులు చట్టాలు రక్తహీనత ఆరోగ్యపరమైన సమస్యలపై ఎలాంటి పౌష్టికా ఆహారం తీసుకోవాలి అనే అంశంపై అవగాహన పెంచుకోవాలన్నారు. గ్రామాలలో అవ్వ తాతలు మనవరాలు పెళ్లి చూడాలని చిన్న వయసు లోనే పెండిల్లు చేస్తుంటారని ఆడపిల్లకు 18 నిండిన తర్వాత మగ పిల్లలకు 21 పెళ్లి వయసు అని ఈ వయసులోపు పెళ్లిళ్లు చేస్తే చట్టరీత నేరమని తెలిసిన ఇప్పటికి గ్రామాలలో బాల్యవివాహాలు చేస్తున్నారని వీటిపై అవగాహన కలిగి ఉండాలని ఆడపిల్లలు తమ భవిష్యత్తుపై లక్ష్యాలను నిర్ణయించుకొని ముందు సాగాలన్నారు. అంగన్వాడి టీచర్ రహజాన్, కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో కిశోర బాలికల వికాసం

విశాలాంధ్ర-సుండుపల్లి: మండల కేంద్రానికి సమీపంలోని చిన్నంశెట్టిపల్లి అంగన్వాడీ కేంద్రంలో కిషోర బాలికల వికాసం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ.సి.డి.ఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి మాట్లాడుతూ బాలలహక్కులు, రక్షణ, పోక్సో చట్టం, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ భద్రత, విద్య యొక్క ప్రాముఖ్యత, బాల్య వివాహాల వలన జరిగే నష్టం గురించి ఇంకా పలు విషయాలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త చిట్టెమ్మ, గ్రామ పెద్దలు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సీనియర్ నేత పాలకొండ్రాయుడు మృతి

- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రులు

విశాలాంధ్ర-రాయచోటి: రాయచోటి తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే సుగువాసి పాలకొండ రాయుడు(80) మంగళవారం తెల్లవారుజామున బెంగళూరులో అనారోగ్యంతో మృతి చెందారు. ఈయన రాయచోటి ఎమ్మెల్యేగా నాలుగు సార్లు, రాజంపేట ఎంపీగా ఒకసారి ఈయన పని చేశారు. ఈయన అంత్యక్రియలు గురువారం నిర్వహిస్తున్నట్లు సమాచారం. పాలకొండ రాయుడు మృతిపై అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, రాష్ట్ర రవాణా క్రీడ, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. పాలకొండ రాయుడు మృతి ఆయన కుటుంబంతో పాటు, రాయచోటి నియోజకవర్గ ప్రజలకు, తెలుగు దేశం పార్టీ కార్యకర్తలకు తీరని లోటు అని వారు తెలిపారు.

భౌతికయానికి ప్రముఖుల నివాళి

రాయచోటి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ్రాయుడు భౌతికకాయాన్ని జిల్లాలోని పలువురు ప్రముఖులు హాజరై ఘన నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసులు రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డిలు అలాగే నియోజవర్గంలోని అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

మహిళా ఉద్యోగులకు మరో శుభవార్త

- ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు



విశాలాంధ్ర-కడప: నిన్నటి రోజు రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉద్యోగులకు మరో శుభవార్త చెప్పారు. 21 జి వోను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు ఎన్నో కాన్పు ఉన్నా వారికైన 180 రోజుల జీతంతో కూడిన లీవు ఇస్తూ జి వో 21 ని రిలీజ్ చేసినందులకు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, జీవో రావడానికి కృషి చేసిన ఏపీయన్ జివో రాష్ట్ర అధ్యక్షులు కె.వి శివారెడ్డికి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. విద్యా సాగర్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన కడప జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి డి రవికుమార్, మహిళా విభాగ కన్వీనర్ భారతి, ఈ కార్యక్రమంలో సిటీ అధ్యక్షులు చిన్నయ్య, కార్యదర్శి సైలెశ్వే రెడ్డి, బి.కృష్ణ కుమారి, సిటీ యూనిట్ ఉపాదక్ష్యులు సి.వై. చందన, టి.గాయత్రి, జి. శోభా రాణి, యం. శాంతి, ఎస్. జానకి, ఏం.అరుణమ్మ, బి. బేబీ, జి.మెర్రీ, జమున, సిటీ సెక్రటరీ, నాగభూషణం, సి.పి.ఎస్- సిటీ సెక్రటరీ పాల్గొన్నారు.

రాయుడు.. అశ్రునివాళి

• టిడిపి సీనియర్ నేత పాలకొండ్రాయుడు మృతి • తీవ్ర విషాదంలో రాయచోటి

విశాలాంధ్ర-రాయచోటి: రాయచోటి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ్రాయుడు(80) బెంగళూరు ఆసుపత్రిలో సికేస్త పొందుతూ మంగళవారం తుది శ్వాస విడిచారు. ఈ సంఘటన రాయచోటి పట్టణంలో తీవ్రవిషాదం అలుముకుంది. రాయచోటి పట్టణంలో పాలకొండ్రాయుడు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారు. తనదైన శైలిలో హిందూ ముస్లింలను కలుపుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పాలకొండ్రాయుడు పాలన కొనసాగింది. నియోజవర్గం పరిధిలో పాలకొండ్రాయుడికి బలమైన అనుచర వర్గం ఏర్పాటు చేసుకున్నారు. పాలకొండ్రాయుడకు ఇద్దరు కుమారులు. బాల సుబ్రమణ్యం, ప్రసాద్ బాబు వీరిద్దరు కూడా తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతున్నారు. పాలకొండ్రాయుడు తెలుగుదేశం పార్టీలో సీనియర్ నేతగా ఉన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అత్యంత సన్నిహితంగా ఉండేవారు.

సుగవాసి రాజకీయ ప్రస్థానం

- 1978లో రాయచోటి అసెంబ్లీ స్థానానికి తోలి సారిగా జనతా పార్టీ తరపున పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి మహల్ హబీబుల్లాపై విజయం సాధించారు.
- 1983లో రాయచోటి అసెంబ్లీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే మహల్ హబీబుల్లా సతీమణి మహల్ షవరున్నిసాపై విజయం సాధించారు.
- యన్టీఆర్ టిడిపి పార్టీ స్థాపించి టిడిపిలోకి ఆహ్వానిచండంతో టిడిపిలో చేరారు.
- 1984లో రాజంపేట పార్లమెంటు స్థానానికి పోటిచేసి కాంగ్రెస్ అభ్యర్థి అన్నయ్యగారి సాయి ప్రతాప్ పై విజయం సాధించారు.
- 1990లో కాంగ్రెస్ అభ్యర్థి మండిపల్లి నాగిరెడ్డి పై పోటి చేసి తోలి సారి ఒటమిని చవిచుశారు.
- 1991లో రాజంపేట పార్లమెంట్ స్థానానికి అన్నయ్యగారి సాయిప్రతాప్ పై పోటీ చేసి ఒటమిని చవిచుశారు.
- 1992లో రాయచోటి అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ మండిపల్లి నాగిరెడ్డి రాజకీయ వారసుడిగా మండిపల్లి నారాయణ రెడ్డి పై పోటిచేసి ఒటమిని చవిచుశారు.
- 1994లో రాయచోటి అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తే సేమ్ సీన్ రిపీట్ అయ్యింది.
- 1999లో రాయచోటి అసెంబ్లీ స్థానానికి మండిపల్లి నారాయణ రెడ్డి పోటి చేసి విజయం సాధించారు.
- 2004లో రాయచోటి అసెంబ్లీ స్థానానికి కాంగ్రెస్ మండిపల్లి కుటుంబంలో అభ్యర్థిని మార్చింది శ్రీలత రెడ్డి కు టికెట్ దక్కడంతో అమేపై సైతం విజయం సాధించారు.
- 2004 తర్వాత నియోజకవర్గాల పునర్విభజనలో లో భాగంగా లక్కిరేడ్డిపల్లి నియోజకవర్గం గల్లంతు కావడంతో లక్కిరేడ్డిపల్లి లోని రాజకీయ కుటుంబాలు రాయచోటి నియోజకవర్గంలో పోటిచేయక తప్పలేదు.
- 2009 లో రాయచోటి అసెంబ్లీ స్థానానికి గడికోట శ్రీకాంత్ రెడ్డి పై పోటి చేసి ఒటమిని చవిచుశారు.
- ఇవే ఆయనకు చివరి ఎన్నికలు. 1978 నుంచి 1984 వరకు ఒటమి ఎరుగని నాయకునికి చంద్రబాబు నాయుడు టిడిపి పగ్గాలు చేపట్టాకా 1990 నుంచి 1994 వరకు కోంత గడ్డు పరిస్థితులు ఎదుర్కోవాల్సివచ్చింది. 1999 నుంచి 2004 వరకు తిరిగి వెనక్కు చుసుకోకుండా ముందుకు దుసుకేళ్లారు. 31 ఏళ్ల తన రాజకీయ ప్రస్థానంలో 8 దఫాలు ఏమ్మేల్యే గా పోటి నాలుగు సార్లు ఏమ్మేల్యేగా గెలుపొందారు. రాజంపేట పార్లమెంట్ స్థానానికి రెండు దఫాలు పోటి చేసి ఒక సారి ఎంపిగా విజయం సాధించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం తర్వాత ఆయన రాజకీయాలకు దూరంగా వున్నారు. వారసులు సుగవాసి బాలసుబ్రమణ్యం, సుగవాసి ప్రసాద్ బాబు లు ప్రత్యక్షంగా రాజకీయాలు చేస్తారన్న ఆయన పేద్దగా ఆసక్తి చూపలేదు.

ఆదాయం పెంపునకు ప్రయత్నాలు

- క్షేత్రస్థాయిలో నివాస గృహాల పరిశీలన
- సిబ్బందికి దిశానిర్దేశం చేసిన కమీషనర్ శేషఫణి

విశాలాంధ్ర-యర్రగుంట్ల: స్థానిక పురపాలిక పరిధిలో ముఖ్యంగా నడిబొడ్డు ప్రాంతంలో క్షేత్రస్థాయిలో నివాస గృహాలను పరిశీలన చేసి వాటి ఇంటి పన్నులపై సమగ్ర సమాచారం సేకరించడం ద్వారా పురపాలిక రాబడికి మార్గం సుగుమం చేయాలని మున్సిపల్ కమీషనర్ శేషఫణి సిబ్బందికి దిశానిర్దేశం చేసినట్లు సమాచారం. ఈ మేరకు ఆయన సదరు మున్సిపల్ యంత్రాంగంతో సమావేశం నిర్వహించినట్లు తెలిసింది. గ్రామ పంచాయతీగా ఉన్న సమయంలోని ఇళ్లను పూర్తిగా తొలగించి పునఃనిర్మించడం, ఉన్న గృహాలపై బహుళ అంతస్తులు నిర్మించడం, ప్రభుత్వ పక్కా గృహం మంజూరు చేయించుకొని అదే స్థానంలో భవంతులు నిర్మించుకున్న వాటిపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన ఆవశ్యకతను కమీషనర్ సిబ్బందికి నొక్కి వొక్కానించినట్లు సమాచారం. పట్టణంలోని నడిబొడ్డుతో పాటు ఆయా సచివాలయాల పరిధిలో పూర్తిస్థాయిలో పరిశీలనలు జరిపి గుర్తించిన వాటి యజమానులకు నోటీసులు జారీ చేయాలని కమీషనర్ ఆదేశించినట్లు తెలిసింది. నగర పంచాయతీగా మార్పు చెందిన నాటి నుండి చాలా మంది యజమానులు తమ ఇళ్ల పన్ను తిరకాసు పద్దతుల్లో చెల్లిస్తూ పురపాలిక ఆదాయానికి గండి కొడుతున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్న నేపథ్యంలో కమీషనర్ ఈ అంశంపై దృష్టి సారించి మున్సిపల్ ఆదాయం పెరిగేందుకు దోహదపడే చర్యలకు ఉపక్రమించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పేదలకు వరం సిఎం రిలీఫ్ ఫండ్: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సహాయ నిధి పేదలకు వరం లాంటిదని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి కొనియాడారు. మంగళవారం కోడూరు మండలంలోని ఓబనపల్లికి చెందిన కస్తూరి చంద్రశేఖర్‌కు రూ-80,037, శెట్టిగుంటకు చెందిన సయ్యద్ ఫాతిమాకు రూ-3,03,920, ఓబులవారిపల్లి మండలంలోని వైకోటకు చెందిన ఉమ్మక జయమ్మ కు రూ-70,442, చిట్వేల్ మండలంలోని చిట్వేల్ టౌన్ కు చెందిన అనందల సుబ్బన్న కు రూ-95,752, కె కందులవారిపల్లి ఎగువ హరిజనవాడకు చెందిన దనాసి పెంచలమ్మకు రూ- 29,544 రూపాయల చెక్‌లను తీసుకుని భాదితుల నివాసానికి వెళ్లి అందరి సమక్షంలో చెక్ లు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బత్తిన వేణుగోపాల్ రెడ్డి, సింగమాల విశ్వనాధ రెడ్డి, మహెంధర్ రెడ్డి, మల్లిఖార్జున రెడ్డి, పిఎస్ వేణు, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డిసిఎంఎస్) ఛైర్మెన్ యర్రగుండ్ల జయప్రకాష్, సీనియర్ నాయకులు నీలకంఠయ్య, క్లస్టర్ ఇంఛార్జి వ్యవసాయ విభాగం నియోజకవర్గ అధ్యక్షులు నాగినేని వెంకటరమణ, సర్పంచ్ సాలాపక్షి శివశైలజ, చంద్రశేఖర్, బల్లేపల్లి భాస్కర్, కోలా సుబ్రమణ్యం, కమతం నాగరాజు,అడపాల బాలాజీ, రాజుకుంట సర్పంచ్ గుత్తి నరసింహులు స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చెత్త తరలించు వాహనాల మరమ్మతులు చేపట్టాలి

స్థానిక సమస్యలు పరిష్కరించడంలో అధికారుల నిర్లక్ష్యం విడనాడాలి

విశాలాంధ్ర-బద్వేలు: మున్సిపల్ ఉద్యోగ - కార్మికుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బద్వేలు మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పాత మున్సిపల్ కార్యాలయం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి తమ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ కోశాధికారి కాలువ శివకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్నప్పటికీ మున్సిపల్ కార్మికులకు గత సమ్మె కాలంలో ఇచ్చిన వాగ్దానాలకు జీవోలు జారీ చేయక పోగా, ప్రస్తుతం ఉన్న ఆప్కాస్ సంస్థను సైతం రద్దుచేసి ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించాలనుకోవడం దుర్మార్గమని, అటువంటి చర్యలను విరమించుకొని కార్మికులను పర్మినెంట్ చేయాలని స్థానిక మున్సిపాలిటీలో చెత్త తరలించే వాహనాలను పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేయించి వాహనాలపై పని చేస్తున్న కార్మికుల ప్రాణాలను కాపాడాలని, వాహనాలకు ఇన్సూరెన్సులు పూర్తిస్థాయిలో చేయాలని, గత సమ్మె కాలపు వేతనం మంజూరు చేయాలని, కార్మికులకు రక్షణ పరికరాలు అందించాలని,పట్టణ అవసరాలకు అనుగుణంగా పారిశుద్ధ్య వాహనాలను సమకూర్చాలని, చనిపోయిన కార్మికులకు ఎక్స్గ్రేషియాలు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, సిబ్బందిని పెంచాలని పలుమార్లు అధికారులకి తెలియజేసినప్పటికీ సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారని ఇప్పటికైనా కార్మికుల సమస్యలను పరిష్కరించుటకు నిర్లక్ష్య వైఖరిని విడనాడి సమస్యలు పరిష్కరించాలని లేనియెడల రానున్న కాలంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ యూనియన్ పట్టణ కన్వీనర్ కె. నాగేంద్రబాబు, యూనియన్ అధ్యక్షులు పులి శాంప్రవీణ్, ఉపాధ్యక్షులు గంటా శ్రీనివాసులు, దియ్యాల దేవమ్మ, ప్రధాన కార్యదర్శి దియ్యాల నాగేంద్రబాబు, కార్యదర్శులు బద్వేల్ ప్రవీణ్ కుమార్, నాగరపు సత్యరాజు, కమిటీ సభ్యులు ఇండ్ల చంద్రశేఖర్, పద్మిశెట్టి రామయ్య, పి.పి.వరప్రసాద్ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పాలకొండ్రాయుడుకు ఘన నివాళులు

విశాలాంధ్ర-సుండుపల్లె: ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఎంకెఆర్ జూనియర్ కళాశాల ఆవరణంలో స్వర్గీయ మిన్నంరెడ్డి శివారెడ్డి స్మారక క్రికెట్ టోర్నమెంట్ ఆవరణలో రాయచోటి ఎమ్మెల్యే పాలకొండ రాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే జిల్లా కోశాధికారి పల్లం చందు, మండల అధ్యక్షులు తిరుపాల్ నాయక్‌లు మాట్లాడుతూ 1978లో జనతా పార్టీ ద్వారా రాజకీయ ఆరంగేట్రం చేసి తొలి ప్రయత్నంలో ఎమ్మెల్యేగా, 1983లో ఇండిపెండెంట్ ఎమ్మెల్యే గా, 1984లో తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటరీ ఎంపీ గా, 1999లో మూడవసారి ఎమ్మెల్యే గా,2004 ఎన్నికలలో ఎమ్మెల్యేగా రాయచోటి నియోజకవర్గంలో తనదైన శైలిలో క్రియాశీలక రాజకీయాలలో తనదైన ముద్ర వేసిన రాజకీయ దురందరుడని ప్రజా నాయకుడు, బలిజ జాతి ఆణిముత్యం,సుగవాసి పాలకొండరాయుడు ఆత్మకు శాంతిని చేకూర్చాలని ఆ భగవంతుడిని పార్థిస్తూ. ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నాయకులు గోపాల్,కర్ణ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చెన్నంశెట్టి వెంకటరమణ, రెడ్డయ్య రాజు, ఆరిఫ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.